## కోటగుళ్ళను సందర్శించిన లండన్ దేశస్థుడు



2 లో




శ్రీ దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం । 31 । జనవరి । 2025 । పేజీలు : 20




2 లో

## గిరిజన గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తాం

సమస్యలను పరిష్కరిస్తా

వన దేవతలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

సత్వర వైద్య సేవలకు శిబిరాలు, అందుబాటులో అంబులెన్స్

## డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదుల పై

# వేగంగా స్పందించాలి

సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదుల పై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలి

షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి : అడిషినల్ డిజిపి స్వాతి లాక్రా

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 30, మేజర్ న్యూస్ సూర్య, డయల్ 100 నుంచి వచ్చే ఫిర్యాదుల పై స్టేషన్ అధికారులు , సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని అర్గనైజన్, హోంగార్డ్స్ అడిషినల్ డిజిపి స్వాతి లాక్రా అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీ ల్లో భాగంగా గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ తనిఖీ కై పోలీస్ అతిథి గృహానికి మిగతా 2లో..



## కొమ్మాలలో మహిళా అఘోరీ హల్ చల్

చేతిలో నల్ల కుక్కపిల్ల తో ప్రత్యక్షం

ఓ వ్యక్తి పై అఘోరీ దాడికి ప్రయత్నం



2 లో



4 లో

## హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ లో వెన్నెముఖ నొప్పులకు వైద్యసేవలు

ఇంటర్వెన్షనల్ పెయిన్ మేనేజ్ మెంట్ మార్గదర్శనీకుడు డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి




శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం ఏటూరునాగారం వారి ఆధ్వర్యంలో

న్యూ వన్ అపోలో హాస్పిటల్ ఏటూరునాగారం మరియు

ధాత్రి ఆర్థోపెడిక్ & సైకియాట్రి హాస్పిటల్ వరంగల్ వారి

ఉచిత ఆర్థో & జనరల్ మెగా వైద్య శిబిరం

తేది: 02-02-2025 ఆదివారం

స్థలం: షిర్డీ సాయిబాబా ఫంక్షన్‌హాల్ ఏటూరునాగారం

ఉదయం: 09: 00 నుండి మ॥ 02: 00 గం॥ల వరకు

డా॥ అంబటి అజయ్ కుమార్
DNB(Ortho) FIJR
ఎముకలు, కీళ్ళు మరియు వెన్నుముక వైద్యనిపుణులు
కీళ్ళు మార్పిడి శస్త్ర చికిత్స వైద్య నిపుణులు

డా॥ నమ్రత దేవులపల్లి
MBBS, MD (Psychiatry)
నరములు మరియు మానసిక వైద్యనిపుణులు

డా॥ డి. రామారావు
MBBS, (MD)
బి.పి, షుగర్, ఆస్తమా, జ్వరాలు, జనరల్ వైద్య నిపుణులు

ఉచిత సేవలు

1. ప్రతి ఒక్కరికి ఉచితంగా చూడబడును మరియు మందులు ఇవ్వబడును
2. 2,000 రూపాయల విలువ గల ఎముకల ధృడత్వ (BMD) పరీక్షలు ఉచితం (50 సం॥లు పై బడిన వారికి మాత్రమే)
3. RBS షుగర్ పరీక్షలు ఉచితంగా చేయబడును.
4. థైరాయిడ్ మరియు కొలెస్ట్రాల్ పరీక్షలు తప్పనిసరి అయితే చేయబడును

చైర్మన్ & కమిటి
శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయం

న్యూ వన్ అపోలో హాస్పిటల్
వై జంక్షన్ ఏటూరునాగారం

Divya Flex Printers




## కొమ్మాలలో మహిళా అఘోరీ హల్ చల్

### చేతిలో నల్ల కుక్కపిల్ల తో ప్రత్యక్షం

### ఓవ్యక్తి పై అఘోరీ దాడికి ప్రయత్నం

గీసుగొండ జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొమ్మాల గ్రామం వద్ద మహిళా అఘోరీ ప్రత్యక్షమై హల్ చల్ చేసింది.చేతిలో నల్ల కుక్కపిల్లను పట్టుకొని స్థానికులతో వాగ్వాదానికి దిగింది.మహిళా అఘోరీని చూడటానికి స్థానికులు ఎగబడ్డారు.కొందరు తమ మొబైల్ లో అఘోరిని చిత్రీకరించారు.అఘోరీలు కుంభమేళాలో ఉండాలని,ఇక్కడ ఎందుకు ఉన్నావ్ అని ఓ వ్యక్తి ప్రశ్నిస్తే ఆగ్రహానికి లోనై అతనిపై తన వద్ద ఉన్న కర్రతో దాడికి ప్రయత్నించింది.కొద్దిసేపటి తరువాత అక్కడి నుండి వెళ్ళిపోయింది.

### కోటగుళ్ళను సందర్శించిన లండన్ దేశస్థుడు

గణపురం (రూరల్) జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య :కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను గురువారం లండన్ కు చెందిన రోజ్ మెల్విన్ సందర్శించారు. ఆయన కాకతీయుల ఆలయాలపై పరిశోధన చేస్తూ హనుమకొండ వేయి స్తంభాల గుడి ఫోర్ట్ వరంగల్ రామప్ప దేవాలయం తో పాటు గణపురం కోటగుళ్లను సందర్శించి వాటి చరిత్రను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కాకతీయుల శిల్ప సంపద ఎంతో అద్భుతమని కొనియాడారు. ఆయన వెంట పర్యటక శాఖ అసిస్టెంట్ ప్రమోషన్ అధికారి, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ తదితరులు ఉన్నారు.

### డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదుల పై

# వేగంగా స్పందించాలి

మొదటి పేజీ తరువాయి..

చేరుకున్న అడిషినల్ డిజిపి కి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పాగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం వరంగల్ పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అడిషినల్ డిజిపి స్వాతి లాక్రా పాల్గొన్ననారు. కమిషనరేట్ విభాగం పని తీరు ను, శాంతి భద్రత నియంత్రయణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తూ చర్యల పై పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అడిషినల్ డిజిపి కి వివరించారు. ఈ సందర్భంగా అడిషినల్ డిజిపి స్వాతి లాక్రా మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన ఫిర్యాదులకు అధిక ప్రా ధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. మహిళ రక్షణకై ఏర్పాటైన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం లో అధికారులు సున్నితం గా వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు. బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసులు నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, స్టేషన్ అధికారులకు భరోసా కేంద్రం పని తీరు తెలిపే విధంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కేంద్రం కార్యాకలపాలను తెలుసుకోవాలన్నారు. ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, ర్యాగింగ్ లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాలలో సేఫ్టీ ఉమెన్ , యాంటీ డ్రగ్స్ , స్టేఫ్టీ ట్రాఫిక్ , యాంటీ ర్యాగింగ్ క్లబ్స్ ను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వీటిపై పోలీస్ జాగృతి కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం నిరంతరం తనిఖీలు కొనసాగించాలని అడిషినల్ డిజిపి స్వాతి లాక్రా తెలిపారు. సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్ , రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీలు చేతన్, మనాన్ భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్ఐ లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








# గిరిజన గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తాం



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 30 (మేజర్ న్యూస్): అటవీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతాలలో గల ఐలాపూర్, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాల లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండాయి గ్రామంలో సమ్మక్క సారక్క వనదేవతలను కలెక్టర్ దర్శించుకున్నారు. అమ్మవార్ల పూజారి కాక వెంకటేశ్వర్లు గిరిజన సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా ప్రత్యేక అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సత్వర వైద్య సేవలను అందించడానికి స్థానికంగా



ఉండే వారితో విధులను నిర్వహిస్తామని, గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యలు ఒకేసారి పరిష్కరించడానికి సాధ్యపడదని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సమస్యను పరిష్కరించడానికి కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ఈనెల 12 నుండి కొండాయి గ్రామంలో జరిగే మినీ మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని వివరించారు. గ్రామాలలోని సమస్యలను ప్రజలు సమిష్టిగా పెట్టించుకుని ఆయా సమస్యల





పరిష్కారం కోసం కలసికట్టుగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యలను పరిష్కరించడం కోసమే గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను మధ్యాహ్నం భోజనం అందిస్తున్న దానిపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కొండపర్తి సందర్శన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తిని సందర్శించారు. సంబంధిత అధికారులకు సూచనలు చూపించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, ఆయా శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్ముడి మార్గం అనుసరణీయం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపితకు ఘన నివాళి**



పరకాల ,జనవరి 30, మేజర్ న్యూస్ సూర్య: జాతిపిత మహాత్మా గాంధీ చేసిన అహింసా పోరాటం ఆదర్శనీయమని, ప్రపంచానికంతతటికి చాటిన ఘనత మహాత్ముడుదని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపితకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ మార్గం ఆదర్శణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, పబ్బ శ్రీనివాస్, లక్కం వసంత, ఉడుత అరుణ్, గొట్టి రమేష్ ,దుప్పటి రాజేష్, మార్క రజనీకాంత్, ఎండి అలీ, సూదమల్ల కిషోర్, ఎండి సాధిక్ పాషా, బొచ్చు జెమిని, అనిల్ ,సుధీర్ బాబు, కిషన్, బొచ్చు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగించదు




కాటారం, జనవరి 30, మేజర్ సూర్య న్యూస్: సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించొద్దని కాటారం ఎస్సై అభినవ్ అన్నారు. గురువారం మండలంలోని అంకుశ పూర్ గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కులవివక్ష, అంటరానితనాన్ని నిర్మించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదర భావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అభినవ్, తాసిల్దార్ నాగరాజు, ఆర్ఐ వెంకన్న, దళిత నాయకులు బోడ రాజన్న, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనలు పాటిస్తేనే

# అనుమతుల మంజూరు



**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**లే అవుట్, బిల్డింగ్ నిర్మాణ అనుమతుల జారీ కోసం**

**క్షేత్ర స్థాయి పరిశీలనలు**



వరంగల్ టౌన్, జనవరి 30, మేజర్ న్యూస్ సూర్య: భవన నిర్మాణ దారులు నిర్దేశిత నిబంధనలు పాటిస్తేనే అనుమతుల మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు.గురువారం నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో లే అవుట్ ల ఏర్పాటు బిల్డింగ్ నిర్మాణ అనుమతులకై పలువురు దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ గురువారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా లే ఔట్ అనుమతుల జారీ కోసం అమ్మవారి పేట మడికొండ ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం వడ్డే పల్లి ప్రాంతం లో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి సమాచారాన్ని ధృవీకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధి లో నిర్మాణాలు చేపట్టే వారు ఖచ్చితం గా చట్టం లో పేర్కొన్న నిబంధనలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఎర్షాద్ , రజిత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఐజేయూ లక్ష్యం



**టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి**

**ఘనంగా టీయూడబ్ల్యూజే 2025 డైరీ ఆవిష్కరణ**

హనుమకొండ , జనవరి 30, మేజర్ న్యూస్ సూర్య: జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తామని, జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూ డబ్ల్యూజే(ఐజేయూ) ముందుకు సాగుతున్నదని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి తెలిపారు.గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు.అక్రిడేషన్ లపై జరుగుతున్న దుష్ప్రచారం జర్నలిస్టులు నమ్మవద్దని కోరారు. అలాగే హెల్త్ కార్డుల సాధనకు కృషి చేస్తున్నామని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం దిశగా పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, యూనియన్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడేపల్లి మధు, హౌజింగ్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర నాయకులు కంకణాల సంతోష్,, పి. శివ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, నల్లాల బుచ్చిరెడ్డి, పి. విష్ణు వర్ధన్, ఎండి నయీం పాషా, గన్ను సంతోష్, రంజిత్, కార్యవర్గ సభ్యులు పులికంటి రాజేందర్, దండు మోహన్, ఎం. ఓదెలు,వాజిద్, టి. రవి, పి. రామారావు,ఖాదర్ పాషా పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ లో

# వెన్నెముఖ నొప్పులకు వైద్యసేవలు

**ఇంటర్వెన్షనల్ పెయిన్ మేనేజ్ మెంట్ మార్గదర్శనీకుడు డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి**

**ఆపరేషన్ లేకుండానే వెన్నముఖ నొప్పులకు చికిత్స**

**నొప్పులు లేని జీవన విధానాన్ని అందించడమే లక్ష్యం**

**ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటి సారిగా అత్యాధునిక వైద్య విధానం**






సూర్య ప్రతినిధి, జనవరి 30 మేజర్ న్యూస్): దీర్ఘకాలికంగా నడుము, వెన్నముఖ నొప్పులతో బాధపడుతున్నవారు హైదరాబాద్ కు వెళ్ళాల్సిన అవసరం లేకుండా ఇప్పుడు వరంగల్ లో వెన్నముఖ నొప్పులు, నరాలకు సంబంధించిన వైద్య సేవలు హనంకొండలోని చక్రవర్తి ఆస్పత్రిలో ప్రారంభమయ్యాయి. ఎఫ్ఐపిఎం రాకతో వరంగల్ ఆరోగ్య సంరక్షణలో ఒక అద్భుతమైన పురోగతిని సాధించింది, దీర్ఘకాలిక నొప్పికి చికిత్స చేయడానికి ఆధునిక పద్ధతులలో ప్రత్యేకత కలిగిన డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి అనస్థీషియాలజిస్ట్ , ఇంటర్వెన్షనల్ పెయిన్ మేనేజ్మెంట్ నిపుణుడిగా తన నైపుణ్యాన్ని మిళితం చేసి నిరంతర నొప్పి పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు అత్యాధునిక పరిష్కారాలను అందిస్తున్నారు. ఇంటర్వెన్షనల్ పెయిన్ మేనేజ్ మెంట్ లో దీర్ఘ కాలిక నొప్పితో బాధపడుతున్న వారి ఖచ్చితమైన నొప్పి మూలాన్ని గుర్తించి అధునాత ఇమేజింగ్ టెక్నాలజీతో నొప్పిఉన్న ప్రదేశాన్ని గుర్తించి చికిత్సను చేస్తామని, గతంలో ఈ వైద్య సేవలు హైదరాబాద్ లోనే ఉండేవని చికిత్సకోసం రోగులు వ్యయ, ప్రయాసలకు ఓర్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ హైదరాబాద్ కు వెళ్ళేవారని, ఇలాంటి రోగులకు ఇప్పుడు ఈ సేవలు వరంగల్ లో ప్రారంభించడం ఆనందంగా ఉందని డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి గురువారం సూర్యప్రతినిధికి తెలిపారు. దీర్ఘకాలికంగా నడుం, మెడ, వెన్నెముఖ, నరం లాగడం, మోకాళ్లు, స్ట్రీనల్ కార్డ్, చేతుల్లో తిమ్మిర్లు, భుజంలో తీవ్ర నొప్పి, భిగుసుకుపోవడం, చేతులు పైకి ఎత్తలేకపోవడం, బరువులు ఎత్తలేక పోవడంలాంటి ఆర్థరైటిస్ నొప్పులకు ఈ చికిత్స ద్వారా నయం చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.









## మృతుల కుటుంబాలకు అల్లం బాలకిషోర్ రెడ్డి అండ

గీసుగొండ జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన పాకాల ప్రభాకర్ శర్మ సతీమణి రమాదేవి మరణించగా వారి కుటుంబానికి అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని పంపించారు.అలాగే ఊకల్ గ్రామంలోని నకినబోయిన కొమ్మాలు,ఎలుకుర్తి హవేలీ లో గాదం సందీప్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు అల్లం బాల కిషోర్ రెడ్డి రూ.5వేల చొప్పున రూ.10వేలు పంపగా జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరాగోని రాజ్ కుమార్, మర్రెడ్డి బాధిత కుటుంబాలకు అందచేశారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రడం శ్రీధర్,దుడ్డె శ్రీనివాస్,బొమ్మ గాని కుమారస్వామి,వీరన్న,శ్రీకాంత్ ,పసుల రాజు,ఇనుముల ప్రభాకర్,దౌడురాజేష్ ,కొమురయ్య, వెంకటేశ్వర్లు,సుభాష్,నరేష్, శోభన్ బాబు,ఇంద్రసేనా రెడ్డి,రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి

**జెండర్ స్పెషలిస్ట్ హర్షిత**

గీసుగొండ జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య): బాలికలు అన్నిరంగాల్లో ముందుంటూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జెండర్ స్పెషలిస్ట్ హర్షిత అన్నారు.గురువారం మండలంలోని ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ హర్షిత బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హర్షిత మాట్లాడుతూ బాలికల లింగ నిష్పత్తి పెంచడం, సమానత్వం పెంపొదిచడం ఈ పథకం ముఖ్య లక్ష్యం అని అన్నారు.చట్టాలు, హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని,అవసరమైన సమయాలలో నెంబర్లను తప్పకుండా ఉపయోగించుకోవాలని సూచిం చారు. ప్రతి ఒక్కరూ చదువులో ముందుండాలని చదువుతూనే సాధికారత సాధ్యమని తెలపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్




ఎండి. రజక్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రతన్ సింగ్,శ్రీనివాస చారి,వెంకటేశ్వర్లు, స్వరూపారాణి,అనిత,మాధురి, విద్యార్థినీలు పాల్గొన్నారు

# రైతులు కాలానికి అనుగుణంగా వ్యవసాయం చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి జనవరి30 మేజర్ న్యూస్ (సూర్య): మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన పద్ధతి లో వ్యవసాయం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్ర మామూనూర్లో అధిక సాంద్రత పత్తిపై కిసాన్ మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కిసాన్ మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించి సందర్శించారు.అధిక సాంద్రత ప్రత్తి సాగు యజన్యంలో మెలకువలు అనే చిరుపుస్తకం ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన పద్ధతులతో వ్యవసాయం చేయాలని కోరారు.కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ఉపయోగించుకోవాలి అని రైతులకు సూచించారు. వ్యవసాయంలో శాస్త్రవేత్త ల సలహాలు,సూచనలు మేరకు పంట మార్పిడి చేస్తూ వ్యవసాయం





చేయాలని అన్నారు.అలా చేసినప్పుడు నేల సాంద్రత ను కాపాడుకుంటు, అధిక దిగుబడి పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమానికి పీవీ నరసింహారావు పశువైద్య యూనివర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్, వరంగల్ జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ,జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ,జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంగీత లక్ష్మి ,జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగపాణి లు పాల్గొన్నారు.డాక్టర్ కిసాన్ కుమార్ మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పత్తి పద్ధతిని పాటించి అధిక దిగుబడులు సాధించాలని గులాబీ రంగు పురుగును తట్టుకోవాలని దీని వలన కూలీల ఖర్చు తగ్గుతుందని రైతులకు సూచించారు. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ వారు అదిక సాంద్రత పద్ధతి పైన రైతుల సందేహాలు నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్లు అరుణ జ్యోతి,సౌమ్య,రాజు, సాయికిరణ్,శశాంక్, యంగ్ ప్రొఫెషనల్ హర్ష, సాయి చంద్,సుశ్రుత్,రైతులు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి నివారణపై అవగాహన సదస్సు



**కుష్టు వ్యాధి వ్యాప్తి,నివారణపై అవగాహన పెంచుకోని,**
**వ్యాధి నిర్మూలనలో భాగస్వామ్యం అవుదాం**
**స్థానిక పీహెచ్సి వైద్యాధికారి హిమబిందు**

రేగొండ,జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుష్టు వ్యాధి నిర్మూలనపై గురువారం వైద్యాధికారి డాక్టర్.కె హిమబిందు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జనవరి 30వ తేదిన మహాత్మ గాంధీ వర్ధంతి,ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సంధర్భంగా హిమబిందు మాట్లాడుతూ.. చర్మంపై స్పర్శ లేని రాగి వర్ణం గల మచ్చలు ఉంటే వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, వ్యాధి నిర్మూలనకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు వైద్య సిబ్బందికి సహకరించి ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకో వాలన్నా రు. కుష్ఠ వ్యాధి వ్యాప్తి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారు నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని,మెరుగైన వైద్యం తీసుకుంటే వ్యాధి తొందరగా నయం అవుతుందని



సూచించారు.వ్యాధి నిర్మూలన దిశగా ప్రజలను చైతన్యవంతం చేయాలని,వారిలో అవగాహన కల్పించాలని, వ్యాధి ముదరక ముందే చికిత్స చేయించుకోవాలని,ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ జి ఈర్యానాయక్, వైద్యులు చందన,రూపేష్, ఆరోగ్య పర్యవేక్షకులు వినోదలక్ష్మి, ల్యాబ్ టెక్నిషియన్ పోచయ్య, ఫార్మసిస్ట్ సులక్షన, రామారావు, పిహెచ్సి సిబ్బంది రాజేందర్, నిర్మల తదితరులు పాల్గోన్నారు.

**జిల్లా కేంద్రంలో ..ఇరుకైన బస్టాండ్..**

# ఇబ్బందుల్లో వాహనదారులు

**హారన్ల మోతతో హడలిపోతున్న పరిసరప్రాంత ప్రజలు**

**నూతన బస్టాండ్ కోసం నిరీక్షిస్తున్న ప్రయాణీకులు**



ములుగు రూరల్, జనవరి 30 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లాగా ఏర్పాటు అనంతరం బస్టాండ్ కు ఆర్టీసీ వాహనాల రాకపోకలు పెరిగాయి. ఫ్లాట్ ఫాంల నిర్వహణ సరిగా లేకపోవడంతోపాటు ప్రయివేటు వాహనాలు బస్టాండ్ ప్రాంగణంలో ఇష్టారీతిన పార్క్ చేయడంతో బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. దీంతో బస్టాండ్ ప్రవేశ ప్రాంగణానికి ముందే ఆర్టీసీ బస్సులు బారులు తీరుతూ జాతీయ రహదారి 163 పై నిలిపోతున్నాయి. బస్టాండ్ రోడ్డు నుండి శివాలయం వైపు వెళ్ళే వాహనాలు, అటు నుండి ఎన్ హెచ్ వైపు వచ్చే వాహన దారులు రోడ్డుపై బస్సులు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీస్ స్టేషన్ ఎదురు నుండి శివాలయం వైపు వెళ్ళే దారిలో ద్విచక్ర వాహనదారులు, షాపు యజమానులు విచ్చలవిడిగా వాహనాలు పార్కింగ్ చేయడంతో ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లోకి వెళ్లలేక హారన్ల మోతతో చెవులు గుబేలు మనిపిస్తున్నారు. అదే విధంగా బస్టాండ్ లో కంట్రోలర్ పర్యవేక్షణ లేక ఆర్టీసి డ్రైవర్లు ఇష్టారీతిన పార్కింగ్ చేయడంతో వెనుకవచ్చే బస్సులు రోడ్డుపై ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ములుగు నుండి చుట్టు గ్రామాలకు వెళ్ళే బస్సులు ఒక ప్రదేశంలో నిలిపేవారు. ఇప్పుడు ఆ ప్రదేశంలో ద్విచక్ర వాహనాలు నిలుపడంతో బస్సు డ్రైవర్లు ఆవైపు పార్కింగ్ చేయలేక కూడా సమస్య అధిక మవుతోంది. బస్టాండ్ లో పార్కింగ్ చేసే వాహనాలపై ఆర్టీసీ అధికారులు, స్థానిక పోలీసులు అధికారులు దృష్టిసారించి సమస్యను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అయితే జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటుకు నిధులు మంజూరైనప్పటికీ నూతన బస్టాండ్ ఎప్పుడు నిర్మాణం చేపడుతారో అని ప్రజలు నిరీక్షిస్తున్నారు. నూతన బస్టాండ్ ఏర్పాటు అయ్యే వరకైనా బస్టాండ్ లో నెలకున్న సమస్యల పరిష్కారానికి తాత్కాలిక ఏర్పాటైనా చేయాలని ప్రయాణీకులు, స్థానికులు కోరుతున్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ డైరీ ఆవిష్కరణ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 30 మేజర్ న్యూస్: జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా జర్నలిస్టు మిత్రులు పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో యూనియన్ డైరీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే అతిపెద్ద యూనియన్ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అని అలాంటి జర్నలిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కాపాడుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె ల చేతుల మీదుగా డైరీ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ ,కార్యదర్శి సామంతుల శ్యాం, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్,రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల



శ్రీనివాస్ స్ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము, టెమ్జ్ అధ్యక్షులు సాంబయ్య,పూర్ణచందర్,రవి, సీనియర్ రిపోర్టర్ డాక్టర్ సమ్మయ్య గౌడ్,సర్వేశ్వరావు, పల్నాటి రాజు,చిరంజీవి, ఐలయ్య, రజినీకాంత్,మల్లేషమ్ తదితరులు పాల్గొన్నారు.






### బీసీ రాజకీయ యుద్ధభేరి సభను

## విజయవంతం చేయాలి

### భూపాలపల్లి బీసీ పొలిటికల్ జాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి శ్రీనివాసరావు

### మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ



గణపురం జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య: ఫిబ్రవరి 2 ఆదివారం హనుమకొండలోని ఆరట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని భూపాలపల్లి బిసి పొలిటికల్ జాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. గురువారం గణపురం మండల కేంద్రంలో బీసీ యుద్ధభేరి సభ పోస్టర్ ను బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాలకు చెందిన వారే కాకుండా ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు యుద్ధభేరి సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు పెండ్యాల సంపత్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్,మామిండ్ల మల్లికార్జున్ గౌడ్,బత్తిని శివశంకర్ గౌడ్, డాక్టర్ జన్నయ్య,సింగం రాజేందర్, గండు రమేష్, వెంపటి భువన సుందర్, బొట్ల శ్రీనివాస్, పుప్పాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

### కొలువుదీరిన కార్యాలయాలు...

# పోలీస్ స్టేషన్ కోసం ఎదురుచూపులు

**లాంఛనంగా ఇనుగుర్తిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రారంభం**

**బాలుర వసతి గృహంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటు**

**ఇనుగుర్తి ఇంచార్జ్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా గురిజాల హరి ప్రసాద్**

**నెరవేరిన ఉద్యమ కారుడి కల... చిన్నాల కట్టయ్య పోరాటానికి దక్కిన ఫలితం**

**పోలీస్ స్టేషన్ ఏర్పాటు ఒకటే మిగిలింది**



ఇనుగుర్తి, జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలం ఏర్పాటు అయ్యి రెండు సంవత్సరాలు పైన అవుతుండగా ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. కేసముద్రం ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న గురిజాల హరిప్రసాద్ ను ఇనుగుర్తి ఇన్చార్జ్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలను అప్పగించింది.ఈ మేరకు ఆయన గురువారం పదవి బాధ్యతలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీ నేతలు,పలు గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.నూతనంగా ఏర్పాటు అయిన మండలానికి మొదట తాహశీల్దారు కార్యాలయం తరువాత వ్యవసాయ అధికారి కార్యాలయం,మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం,మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఇలా ఒక్కొక్క కార్యాలయం ఏర్పాటు అవుతుండగా మిగిలిన ఒక్క పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం మాత్రం మండల ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ సంబంధిత శాఖ మంత్రులపై,అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

### ఎన్నో పోరాటాలతో మండలాన్ని సాధించి కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నాం

### -చిన్నాల కట్టయ్య,మండల సాధన సమితి కన్వీనర్



ఎన్నో పోరాటాల అనంతరం ఇనుగుర్తి మండలం పూర్తి స్థాయి కార్యాలయా లతో రూపాంతరం చెందుతున్నందుకు సంతోషంగా ఉంది. కొట్లాడి తెచ్చుకున్న ఇనుగుర్తి మండలాన్ని ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతోటి అన్ని వర్గాల ప్రజలందరికీ అన్ని ప్రభుత్వ పథకాలు,సేవలు ప్రజలందరికీ అందేలా చూడాలి.ప్రజలే స్వయంగా తమ సమస్యలను అధికారులకు చెప్పుకునే వెసులుబాటు కల్పించి పారదర్శకంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పరిపాలనను అధికారులు అందించాలి.

# కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




జనగామ అర్బన్, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య: కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి ఫిబ్రవరి 13 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన కోసం జాతిపిత మహాత్మాగాంధీ ముందుండి ఎంతగానో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో అంటరానితనం ఎక్కువగా ఉండేదని, ఈ వ్యాధి పట్ల వివక్ష చూపించేవారని తెలిపారు. 1986 నుంచి కుష్టు నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వ పరంగా ఆరోగ్య శాఖ ద్వారా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధికి బహుళ ఔషధ చికిత్స ఉందని, ఈ వ్యాధి ఉన్న రోగులను ముందుగానే గుర్తించి, 6-12 నెలల పాటు చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. చర్మంపై స్పర్శ, నొప్పి, దురదలేని మచ్చలు, చెవులపై, వీపుపై నొప్పిలేని బుడుపుల లక్షణాల వల్ల ఈ వ్యాధిని గుర్తించవచ్చున్నారు. ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని, దీని నివారణపై మరింతగా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అంతకుముందు కుష్టు వ్యాధి నిర్మూలన, నివారణపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అదే పాఠశాలలోని విద్యార్థులకు అందించే భోజన్ వసతులను తనిఖీ చేసి, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంట చేసే విధానాన్ని పరిశీలించి, ఈ రోజు మెనూలో ఏం ఉంది, ఏం వంట చేశారు?, మెనూలో గుడ్లు ఏరోజు పెడుతున్నారు, మధ్యాహ్న భోజనం ఎన్ని గంటలకు వడ్డిస్తారు వంటి తదితర వివరాలపై ఆరా తీశారు.వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, వంటలను నాణ్యతతో శుచి రుచికరంగా తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, భాస్కర్, వైద్యులు స్వర్ణ కుమారి, శ్యామ్ కుమార్, హెడ్ మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## దేవాలయం ముందు స్థలం కొనుగోలు



గీసుగొండ జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య) గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సహిత రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఆలయ ఛైర్మెన్ ఏనుగుల సాంబ రెడ్డి పనిచేస్తున్నారు.ఆలయానికి ముందు ఇల్లు అడ్డుగా ఉండటంతో ఆ ఇంటి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆడెపు భద్రమ్మ ఇంటి స్థలాన్ని ఆమె కూతుళ్ల నుండి రూ.4లక్షల ధరతో కొనుగోలు చేసినట్లు ఛైర్మెన్ సాంబ రెడ్డి తెలిపారు.ఆ ఇంటి స్థలాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో దేవాలయం పేరిట రిజిస్ట్రేషన్ చేయించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చాడ సంజీవరెడ్డి, దేవాలయ ప్రధాన అర్చకులు వేదాంతం నరసింహాచార్యులు,దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ఆడెపు లింగమూర్తి,రామా కుమారస్వామి, బండారు నరేందర్, ముల్క మార్కండేయ, సత్యనారాయణ, మహ్మద్ సోనీ,పొగాకు కుమారస్వామి, ఆడెపు భద్రమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ఏర్పాటుకు

# రైతులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ , జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య: గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే భూ సేకరణ పై రైతుల ఎలాంటి అపోహాలు చెందవద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లు భూ సేకరణకై పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ, సంగెం మండలం చింతలపల్లి మండలాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్లు వెంకటస్వామి, రాజ్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.






# పెద్ద పెండ్యాల లో సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం

**సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో**

**విద్యతోపాటు సంస్కారాన్ని పెంచుకోవాలి : హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




ధర్మసాగర్ జనవరి 30 (మేజర్ న్యూస్); విద్యార్థులు విద్యార్థి దశలో విద్యతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ఎదగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కోరారు. ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ హనుమకొండ , సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్కార వికాస శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చిన్నప్పటినుండే మంచి అలవాట్లపై శ్రద్ధ చూపిస్తూ చదువును కొనసాగిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. పెద్ద పెండ్యాల ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు వచ్చే విధంగా విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విద్యార్థులతో పాటు సామాజిక దృక్పథాన్ని సైతం కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు . విద్యార్థి దశ అనేది ఎప్పటికీ మర్చిపోలేని విధంగా ఉండేలా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులను విద్యార్థి దశలోని మరుపురాని జ్ఞాపకాలు ఉన్న తస్థాయికి ఎదిగినప్పుడే గుర్తుకొస్తాయని విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను





సహకారం చేయుటతో పాటు తాము ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న పట్టుదలతో చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందిస్తున్న మేనూను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఈవో వాసంతి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పర్యవేక్షణలో ఉన్నతంగా ఎదగాలని కోరారు. మోటివేషన్ స్పీకర్ సిడబ్ల్యుసి సభ్యులు కన్నాపురం దామోదర్ విద్యార్థులు సమాజం హర్షించాలని ఏ తప్పుడు పద్ధతుల కైనా నో చెబుతూనే ఉన్నతమైన ఆలోచన చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు .ఈ కార్యక్రమానికి బత్తిని రాజేందర్ అధ్యక్షత వహించగా సి ఎం ఓ సుదర్శన్ రెడ్డి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్ ,కార్యవర్గ సభ్యులు మార్కె రవీందర్ గౌడ్, గంగారపు యాదగిరి ,తాడూరు లక్ష్మీనారాయణ ,ఎంఈఓ రాంధాన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బత్తిని మమత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు

## పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్‌జిల్లా ప్రతినిధి,జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య ): జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని తన చాంబర్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3 వ తేదీ నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే థియరీ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలు 40 కేంద్రాలు, థియరీ పరిక్షలు 20 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెషన్ లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. థియరీ పరీక్షలకు గాను జిల్లాలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో 4392 మంది రెండవ సంవత్సరంలో 4910 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ కృష్ణవేణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదార్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, ఆర్.టి.సి డి.ఎం. ఎం. శివప్రసాద్, విద్యాశాఖ ఎ.సి.జి.ఈ ఎం. శ్రీరాములు,పోస్టల్ అధికారి గోపాలకృష్ణ, మునిసిపల్ డి.ఈ సి.హెచ్. ఉపేందర్, ఎన్.పి.డి.సి.ఎల్ అధికారి బి. రాజ్యలక్ష్మి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందజేత

జనగామ అర్బన్, జనవరి 30 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో మాధురీ షా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాల అమలుకు ఎంతగానో కృషి చేసిన





జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి పరిశీలన, గ్రామ సభలను విజయవంతం చేసిన మండల ప్రత్యేక అధికారులకు, వారి బృందాలకు, రెవెన్యూ విభాగం, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, డిప్యూటీ తహసీల్దార్లు, విద్యుత్, వైద్యారోగ్య, విద్య, ఎక్సైజ్, ఇలా వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులందరికీ ఉత్తమ ఉద్యోగి, ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అంతకుముందు టీఎన్జీవోస్, పశు సంవర్ధక ఫోరం, వ్యవసాయ శాఖ వారి దైనందినలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీపీఓ స్వరూప,





### వాసవి క్లబ్ ఆధ్వర్యంలో

### మహాత్మా గాంధీకి ఘననివాళి..




మహబూబాబాద్ టౌన్, జనవరి 30, మేజర్ న్యూస్(సూర్య):వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కర్లపాటి హరిప్రసాద్,సెక్రెటరీ వొల్లాల సాయికృష్ణ, కోశాధికారి మిత్తింటి ఉపేందర్, సోమ శ్రీనివాస్,కొండ్లి శ్రీనివాస్,తల్లాడ నగేష్,తదితరులు పాల్గొన్నారు.

### ఎం సిపిఐ మండల అధ్యక్షునిగా గుగులోత్ కిషన్ ఎన్నిక

### - ఎంసీపిఐ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మొగిలి



దంతాలపల్లి జనవరి 30 (సూర్య మేజర్ న్యూస్) మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ (ఎంసిపిఐ)దంతాలపల్లిమండల అధ్యక్షుడుగా గుగులోత్ కిషన్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు,భారత కమ్యూనిస్టు పార్టీ (ఎం సి ఐ)మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మొగిలి తెలియ జేశారు,ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ నాకు మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులు కామ్రేడ్ మోగిలి,బీచ్యనాయక్ మరియు జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియజేసారు, నాకు అప్పగించిన ఈ బాధ్యత ను ప్రజా సమస్యల పరిష్కారనికి కృషిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

### నిర్మల హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



నెల్లికుదురుజనవరి 30 మేజర్ న్యూస్(సూర్య) ప్రజల శ్రేయస్సు కోసం ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి అనూహ్యస్పందన లభించిందని డాక్టర్ గటిక రంజిత్ కుమార్ అన్నారు.గురువారం మండలంలోని బడి తండా శివారు సొసైటీ తండాలోతొర్రూరు నిర్మలసర్జికేర్,క్రిటికల్ కేర్ హాస్పిటల్ డాక్టర్ గటిక రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూఈ వైద్య శిబిరంలో స్రీ వైద్య నిపుణులు డాక్టర్ బింగి శృతి,గొట్టిముక్కులరశ్మిత రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించామని,గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకొనిఅవసరమైన వారికి మందులు పంపిణీ చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలోఆస్పత్రి పి ఆర్ ఓ బత్తిని అనిల్ గౌడ్,మేనేజ్మెంట్ ముత్తినేని నారాయణ,ఆస్పత్రి సిబ్బంది స్టాలిన్,ఆఫీజా,ప్రసన్న పాల్గొన్నారు.

## డోర్నకల్ పట్టణంలో డ్వాక్రా అధికారుల

# డాక్యుమెంటేషన్ మాయజలం

**డీఎంసీ,ఇంచార్జు అర్పీ కనుసన్నలోనే**

**బ్యాంకు సొమ్ముకు కన్నం**

**అన్ని పసిగట్టే బ్యాంకు అధికారులకు**

**ఈ మొసం కనిపించలేదా?**

**బడానేతల కుటుంబ సభ్యులు ఉన్నారని**

**భయమా...మోసంలో ఎవరి పాత్ర ఎంతో తేలాలి**

**బ్యాంకు అధికారుల పాత్రపై సిబిఐకి**

**పిర్యాదు... తీగా డొంక కదలాలి.**

**అమెరికాలో ఉన్న ఆమె పొదుపు సంఘానికి 20 లక్షలు**

**జమ... మాయం చేద్దాం అనుకుంటుండగా బయట పడ్డ**

**దొంగలు**

**పిర్యాదు చేసిన వ్యక్తి మీద బడా లీడర్ అక్కసు...**

**ఆమెపై నిందారోపణలు**

డోర్నకల్ జనవరి 30: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మున్సిపాలిటీ పరిదిలోని వెలుగు గ్రామ సమఖ్య సంఘంలో పొదుపు సంఘాల పర్యవేక్షణ చేసే అధికారులే లేని మనిషిని ఉన్నట్టు చూపించి 20 లక్షలు బొక్క పెట్టారు. డోర్నకల్ పట్టణంలో గత 3 సంవత్సరాలుగా ఇంచార్జు ఆర్పీ పర్యవేక్షణలో నడుస్తున్న ఆదర్శ గ్రూప్ పొదుపు సంఘానికి ఈ మద్య కాలంలో కొత్తగా ఋణం మంజూరు చేసే క్రమంలో గ్రూప్ మొదటి లీడర్ గత 3నెలలుగా విదేశాలలో ఉండగా వారీ గ్రూప్ నకు 20లక్షల రూపాయలు ఋణం మంజూరు చేసి గ్రూప్ సభ్యుల ఉమ్మడి బ్యాంకు ఖాతాకు బదిలీ చేయడంతో పలు అనుమానాలు తావిస్తున్నాయి.

**అసలు డ్వాక్రా ఋణం మంజూరు ఎలా.**

డ్వాక్రా మహిళ పొదుపు సభ్యులకు ఋణం మంజూరు చేయలంటే గ్రూప్ మొదటి లీడర్, రెండవ లీడర్ విధిగా అందుబాటులో ఉండాలి వారి సంతకాలతో ఒక డాక్యుమెంట్ తయారు చేసిన తర్వాత అర్పీల పై అదికారి మేప్మా డీఎంసీ, ఆర్పీ తెచ్చిన డాక్యుమెంట్ విచారణ చేసి సంతకాలు మొదటి, రెండవ లీడర్ ల సరిచూసిన తర్వాత చివరి విచారణ తరువాత ధ్రువీకరించి సంతకం పెట్టి బ్యాంకు అధికారులకు సమర్పిస్తే బ్యాంకు వారు డాక్యుమెంట్ పై విచారణ చేసి మొదటి, రెండవ లీడర్ వారి ముందు హాజరైన తర్వాత సంతకాలు తీసుకోని ఋణం మంజూరికి దృవీకరించాల్సి ఉంటుంది. ఇంతా తతంగం ఉన్నా ఆర్పీ తీసుకెళ్ళిన డాక్యుమెంట్ ని మేప్మా డీఎంసీ, బ్యాంకు అధికారులు కాని గుర్తించకుండా గుడ్డి గాడిదకు పళ్లు తోమినేట్లు ఋణం మంజూరు చేసి ఆదర్శ పొదుపు గ్రూప్ అకౌంట్ లో వేశారు.

**అందరికి కనుసన్నలోనే ఈ మాయాజలం**

విదేశాలకు వెళ్ళిన గ్రూప్ లీడర్ లేకుండా ఆ గ్రూప్ నకు ఋణం మంజూరు ఎలా చేస్తారని డోర్నకల్ యాదవ్ నగర్ కు చెందిన ఎండీ.సలీమా అనే మహిళ సభ్యురాలు గుర్తించి బ్యాంకు అధికారులకు సమాచార హక్కుచట్టం క్రింద దరఖాస్తు చేసి, మేప్మా జిల్లా అధికారుల పిర్యాదు చేసింది. పిర్యాదు చేసిన ఈ మహిళపై ఆ గ్రూపులో ఉన్న రాజకీయ నేతల భర్తలు బెదిరింపులకు దిగుతున్నట్లు ఆ మహిళా చెబుతుంది. ఈ విషయంలో బాద్యులైన మెప్మా, బ్యాంకు అధికారులపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా కలెక్టర్, ఎస్పీ, సిబిఐ అధికారులను కోరుతుంది.

## వరి,మొక్కజొన్న పంట క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారులు



కేసముద్రం,జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని ధన్నసరి గ్రామ శివారు లో యాసంగిలో వేసిన వరి, మొక్కజొన్న పంట క్షేత్రాలను మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, అజ్మీరా శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయా ధికారి బి.వెంకన్న,మహ బూబాబాద్ డివిజన్ సాంకేతిక వ్యవసాయ అధికారి బి.రాజుతో కలిసి గురువారం సందర్శిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాసంగి వరి పంటలో ప్రస్తుతము, మొగి పురుగు వచ్చే అవకాశం ఉన్నందు న,వరి నాటిన 15 రోజుల తర్వాత 25 రోజుల లోపు ఎకరాకు 8 కిలోల కార్బో ఫిరాన్ గుళికలను, 20 కిలోల ఇసుకలో కలిపి పొలంలో చల్లుకోవాలని సూచించారు.15 నుంచి 30 రోజుల వయసున్న పొలానికి,30 కిలోల యూరియాతో పాటు 20 కిలోల పొటాష్ ఎరువు లను కలిపి ఎకరా పొలానికి చల్లుకోవాలని సూచించారు.యూరియా మోతాదుకు మించి వాడినట్లయితే రసం పీల్చే పురుగుల ఉదృక్తి ఎక్కువవుతుందని వారు సూచించారు.యాసంగి మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు, ఎరువుల యాజమాన్యం మీద రైతులకు పలు సలహాలు సూచనలు అందజేశారు.అనంతరం ఆగ్రో రైతు సేవా కేంద్రం ధన్నసరి ఎరువుల దుకాణాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్ లు, ఇన్వాయిస్ లు,గోదాం బ్యాలెన్స్ లను పరిశీలించారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి



### తహసిల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్

భీమదేవరపల్లి, జనవరి 30(మేజర్ న్యూస్ సూర్య):కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కోరారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాల్లో భాగంగా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వైద్యులు రెహమాన్, రూబీన ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సమాజంలో లెప్రసీ రోగులను ప్రేమతో ఆదరించాలన్నారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాలు కొనసాగుతాయన్నారు. దేశం నుంచి వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గూర్చి తెలియజేస్తూ, వారికి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన కోసం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రెహమాన్, రూబీన, వైద్య సిబ్బంది వాణి, మోహన్, స్వరూప, శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మ మీరే దిక్కు







**-అబద్ధపు మాటలు -బాధ్యతలేని ముఖ్యమంత్రి.**
**-కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించాలి.**
**-ఢిల్లీ గాంధీలకు తెలంగాణ ప్రజలగోడు పట్టదు**
**-ఆరు గ్యారంటీలు,**
**13 వాగ్దానాలు వందరోజుల్లో అమలు.**
**-ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.**
**-కాంగ్రెస్ పాలనలో నాంచుడు,కూల్చుడు.**
**-ప్రశ్నిస్తే లాటీలు, లేకుంటే లూటీ లు.**
**-ఏడాది కాలంలో రాష్ట్ర ప్రజలకు ఒరిగింది శూన్యం.**
**-కాంగ్రెస్ నాయకుల జేబులు ఫుల్ ప్రజల జేబులకు చిల్లు.**

కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య ):అబద్ధపు హామీలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ సర్కారు కళ్ళు తెరిపించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేలా మంచిబుద్ది ప్రసాదించాలని గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కురవి మండల కేంద్రం లో బి ఆర్ ఎస్ కురవి మండల పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీగా గుడి సెంటర్ నుండి రామాలయం వద్ద ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ మహాత్మా మీరే దిక్కంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేలా చూడాలని చేతులు జోడించి నమస్కరించారు. తెలంగాణ ప్రజల సంక్షేమం పై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకే కాకుండా, ఢిల్లీ గాంధీ లకు పలు మార్లు విన్నవించిన పట్టించుకోలేదని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలను తుతూ మంత్రంగా అమలు చేసి అంతా చేశామంటూ అరచేతిలో వైకుంఠం చూపారని ఆయన అన్నారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల జేబులు నిండుతుండగా ప్రజల జేబులకు చిల్లు పడుతుందన్నారు. ఆరు గ్యారంటీ లు, 13 వాగ్దానాలను వందరోజుల్లో అమలుచేస్తామని ప్రశ్నిస్తే లాటీలు, లేకుంటే లూటీలేనని ఆయన ఎద్దేవా చేశారు. ముప్పై వేల నిరుపేదల ఇండ్లు కూల్చి, హామీలను అమలు చేయమంటే నాంచుడు ధోరణి అవాలంభిస్తుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దరిద్రాన్ని ఎందుకు తెచ్చుకున్నామా అని ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. అమలుకు నోచుకుని ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వైపే మళ్లీ జనం చూస్తున్నారని ఆయన అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో ప్రగతి సాధించిందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అమలుకాని హామీలను ఇచ్చి ఓట్లు దండుకున్నారని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే ప్రజాసంక్షేమాన్ని మరచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి నిమిషానికి, గంటకో మాట మారుస్తూ అబద్ధపుమాటలతో భాద్యతలేని ముఖ్యమంత్రిగాచరిత్ర కెక్కారని ఆయన అన్నారు.ఏడాది పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యమని ఆయన విమర్శించారు. అనతికాలం లోనే కాంగ్రెస్‌పై ప్రజలు విసుగెత్తారని , మళ్లీ కేసీఆర్‌వైపే జనం మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. అబద్దాల పునాదులపై అధికారం చేపట్టిన కాంగ్రెస్ అక్రమ సంపాదన ధ్యేయంగా పనిచేస్తోందని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం రావడం తథ్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసే బి ఆర్ ఎస్ అభ్యర్థులు అదృష్టవంతులని పార్టీ కోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు దక్కుతుందని, పార్టీ శ్రేణులు నిరుత్సాహపడకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు . రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పార్టీ కోసం కష్టపడాలని సూచించారు. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య, బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్ మాజీ వైస్ ఎం పి పి దొంగలి నర్సయ్య యాదవ్, సొసైటీ చైర్మన్ దొడ్డగోవర్ధన్ రెడ్డి, కొండపల్లి శ్రీదేవి ,మాజీ ఎం పి పి గుడిబోయిన రాంచంద్రయ్య నూతక్కి నరసింహారావు, సాంబశివరావు, మాజీ ఎంపిటీసీ చిన్నం భాస్కర్, నేరడమాజీ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, ఉపసర్పంచ్ సంగెం భరత్, సీనియర్ నాయకులు అల్లూరి కిషోర్ వర్మ కిన్నెరమల్లయ్య ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలతో కాంగ్రెస్ నాటకం

### ప్రజా పాలన హామీలను నిరసిస్తూ

### గాంధీ విగ్రహానికి వినతి

### మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్



భీమదేవరపల్లి, జనవరి 30(మేజర్ న్యూస్ సూర్య):ప్రజాపాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో ప్రజలను మోసం చేస్తుందని హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ అన్నారు. మహాత్మా గాంధీ 77 వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, 6 గ్యారంటీ ల పేరుతో 420 హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు తప్ప నేటికీ చేసింది ఏమి లేదన్నారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం, ఆసరా పింఛన్లు నేటికీ పెంచలేదని, నిరుద్యోగులకు భృతి, గృహలక్ష్మి ఎటుబాయేనని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు దాటిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు బి ఆర్ ఎస్ సిద్ధంగా ఉందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను నిరసిస్తూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, మండల అధ్యక్షుడు సురేందర్, మాజీ ఎంపీపీ సంపత్, నాయకులు దార్న శ్రీనివాస్, మాడుగుల అశోక్, అప్పని బిక్షపతి, శనిగరపు సదానందం, కండె సుధాకర్, మాడిశెట్టి కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో

### మధ్యాహ్న భోజన పథక

### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సమన్వయంతో వేం

### చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.50 వేలు అందజేత




కేసముద్రం,జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం కోసం విద్యార్థులకు మధ్యాహ్న భోజనము కార్యక్రమము నిర్వహిస్తుండగా కేసముద్రం వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి సమన్వయంతో,వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్యాహ్న భోజనం కోసం గురువారం రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అజీజ్ బేగ్ మాట్లాడుతూ..విద్యార్థిని విద్యార్థులు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని,మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సమన్వ యంతో విద్యార్థుల మధ్యాహ్న భోజనం కోసం రూ.50 వేలు ఆర్థిక సహయం అందించిన వేం చారిటబుల్ ట్రస్ట్ కు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు, గ్రామ ప్రముఖులు తేరాల శ్రీనివాస్,తేరాల వీరభద్రం, పోలేపాక నాగరాజు, దామర కొండ ప్రవీణ్ కుమార్, పోలేపల్లి వెంకట్ రెడ్డి,మహమ్మద్ నవాజ్ అహ్మద్, షేక్ సప్దర్ అలీ, కళాశాల అధ్యాపకులు గుండమల్ల మధు,కృష్ణ ప్రసాద్,రమేష్ బాబు, చంద్రప్రకాష్,కె.వీరన్న, సంతోష్ కుమార్, కొమ్మాలు,బాలకృష్ణ, సాంబరాజు,రామచందర్, సంతోష్ కుమార్, రాంప్రసాద్,సధాకర్ తోపాటు కార్యాలయ సిబ్బంది వేణు, నరేష్ కుమార్, వాహబ్, లీల, నరేష్ కుమార్,అలివేలు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు ఆదర్శనీయుడు మహాత్మా గాంధీ



హసన్ పర్తి, జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య).అహింసా మార్గం ద్వారా భారతదేశానికి స్వాతంత్రాన్ని సంపాదించిన మహాత్మా గాంధీ మనకే కాకుండా ప్రపంచ దేశాలకు ఆదర్శనీయుడు అని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. గురువారం హసన్ పర్తిలో వాసవి క్లబ్ ఆధ్వర్యములో సంద్రు నాగేందర్ అధ్యక్షతన మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజేశ్వర్ రావు ముందుగా మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ.. మన దేశానికి సత్యాగ్రహం ద్వారా స్వాతంత్రాన్ని సాధించి ఆంగ్లేయ ప్రభుత్వాన్ని గడగడలాడించి అనేక సార్లు జైలు జీవితం అనుభవించిన మహనీయుడన్నారు. అగ్రరాజ్యాధినేత అమెరికా పూర్వ అధ్యక్షులు బరాక్ ఒబామా రాజ్ ఘాటును సందర్శించి ప్రపంచానికి అరుదైనా కానుక బాపూజీ అని ఆయన స్ఫూర్తితో ముందుకు నడిచానని చెప్పడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ వేడుకల్లో క్లబ్ కార్యదర్శి నాగమళ్ళ మాధవ్ శంకర్, మాజీ అధ్యక్షులు వెలగందుల భీష్మనాథం, నాగమళ్ళ సుధీర్, గౌరిశెట్టి కృష్ణమూర్తి, బెలిదె లక్ష్మన్, అప్పని శంకర్ నాగమళ్ళ రవీందర్, అనుగం సతీష్, సంద్రు నటరాజ్, రేబెల్లి ఓం ప్రకాశ్ పాల్గొన్నారు.

### హసన్పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



హసన్పర్తి, జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య). హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మరింత ఉన్నతస్థాయి పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వైస్ చైర్మన్ తంగేళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మడిపల్లి మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్ కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామంచ దయాకర్, సందరాజు సంతోష్ , మండల ఉపాధ్యక్షుడు మంద రాజు, కూకట్ల రమేష్ యాదవ్, ఎం.రవి, రేణిగుంట్ల అశోక్, దయాకర్, కునూరు రంజిత్ గౌడ్, చిలువేరు రమేష్, నాగబెల్లి శివ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో మండలంలోని ఉద్యమ కారుల పాత్ర పై ముద్రించనున్న పుస్తకం

### ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు తమ వివరాలు పంపండి



కేసముద్రం,జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం మండల అధ్యక్షులు చాగంటి కిషన్ అధ్యక్షతన గురువారం కేసముద్రం పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో కేసముద్రం మండలంలోని ఉద్యమ కారుల పాత్ర గురించి ఒక పుస్తకం ముద్రిస్తున్నామని, తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు తమ బయోడేటా,ఉద్య మంలో పాల్గొన్న ఫోటోలు, పేపర్ క్లిప్పింగ్ లు,పూర్తి వివరాలు రాసి ఉద్యమ కారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ కు ఫిబ్రవరి 15వ తేదీ లోపు అందించాలని మనవి చేశారు.ఈ కార్య క్రమంలో మండల ఉద్యమకారుల ఫోరం గౌరవ సలహాదారులు, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కన్న యాకయ్య,అల్లం వెంకటేశ్వర్లు,బాలు మోహన్, వేం నరసింహా రెడ్డి,సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, గాండ్ల మలేంద్రం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# లక్ష డప్పులు - వేల గొంతులు సభకు పార్టీలకతీతంగా మద్దతు తెలిపిన పార్టీ శ్రేణులు.



హసన్పర్తి, జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య).హసన్ పర్తి కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో గురువారం జరిగిన ఎస్సీల ఏ బి సి డి వర్గీకరణ అమలు కై హైదరాబాద్ లో జరుగు వేల గొంతులు- లక్ష డప్పుల ప్రదర్శన సభకు మద్దతుగా పలు కుల, ప్రజా సంఘాలు పార్టీల కతీతంగా మద్దతు తెలిపాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ అమలు చేయడానికి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ.. ఈ సమావేశానికి ముఖ్య అధ్యక్షత వహించిన పుట్ట రవి మాదిగ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ జిల్లా సాంస్కృతిక విభాగం ఇన్చార్జి మిట్టపల్లి సురేందర్ మాదిగ 66 వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ.. వేల గొంతులు - లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పుల తో విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిట్టపల్లి సురేందర్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీల లో ఉమ్మడి రిజర్వేషన్ విధానం అమలు కావడం వల్ల ఒక్క మాల కులం మాత్రమే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కానీ ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితే ఎస్సీల లో 59 కులాలు అభివృద్ధి చెందుతారని అన్నారు. అందరికీ న్యాయం జరగడాన్ని ఓర్చుకోలేని స్వార్థ పరులైన మాలలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేవలం ఒక్క మాల కులం లోని స్వార్థ పరులె వ్యతిరేకం తప్ప సమాజం మొత్తం అంగీకరిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో మాలలు ఒక్క శాస్త్రీయ కారణం చెప్పలేదని అన్నారు. కానీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న బిసి, ఒసి, ఎస్టీ మైనార్టీ, మహిళా నేతలను అసభ్య పదజాలంతో దూషిస్తూ పైశాచిక దాడులు చేయడం మాలల నీచపు మనస్తత్వనికి నిదర్శనమని అన్నారు. సమాజంలో అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ వర్గీకరణను కోరుతున్నారనివారిని దుషించి మాలలు సమాజంలో ఒంటరిగా మిగిలి పోవద్దని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో బూతులు మాట్లాడి, అసభ్య పదజాలంతో దూషించి అనాగరిక పద్ధతులు అవలంభించి ఎస్సీ వర్గీకరణను బలపరిచే శక్తులను అడ్డుకోలేరని అన్నారు. దరువు నాయకులను మాదిగ జాతి గుండెల్లో పెట్టుకుంటుందని అన్నారు. వారి నిబద్ధత చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా జరుగుతున్న ఈ ఘోరమైన కుట్రలను ఎదుర్కోవడం కోసమే ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిని జయప్రదం చేయడం కోసమే వేలాది డప్పులతో సన్నాహక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఆర్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అలాగే గౌరవ అతిథులుగా ఎస్టీ, బీసీ, ఓసి, ఎస్సీ కుల సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చకిలం రాజేశ్వరరావు, బీసీ జేఏసీ చైర్మన్ హనుమన్ల విద్యాసాగర్, బీసీ నాయకులు గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బి సి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ జాతీయ ఉపాధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, పుట్ట బిక్షపతి మాదిగ, ఆరేపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, రేణిగుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, మేకల రమేష్ మాదిగ, సందెల రాజు మాదిగ, కోటపాక శ్రీకాంత్ మాదిగ, బోద యుగంధర్ మాదిగ, టిఆర్ఎస్, బిజెపి, కులా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ చేయాలి

### తక్షణమే మూడు నెలల జీతభత్యాలు విడుదల చేయాలి

### మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ కి వినతి పత్రం అందజేత.

### ఏపీవో విద్యావతి. ఈసీ రజినీకాంత్



నడికుడ జనవరి 30 మేజర్ న్యూస్: గత మూడు నెలల నుండి మండల ఉపాధి హామీ ఉద్యోగులకు జీతభత్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం నడి కూడ మండల పరిషత్ ఉపాధి హామీ ఉద్యోగుల బృందం మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సరోజ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని జీతంతో మండల పరిషత్ లో ఉపాధి హామీ ఉద్యోగాలు చేయడం జరుగుతుందని గత మూడు నెలల నుండి జీతభత్యాలు అందడం లేదు అని ప్రభుత్వ అన్ని సంక్షేమ పథకాల కార్యక్రమాలలో ముందుండి నడిపిస్తున్నామని దయతలచి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ ఉద్యోగుల జీతాలు విడుదల చేయాలని అదే కాకుండా పే స్కేల్ చేయాలని మండల పరిషత్ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విద్యావతి. ఈసీ రజనీకాంత్. టెక్నికల్ అసిస్టెంట్లు రాధిక .కుసుమ.స్వప్న. కంప్యూటర్ ఆపరేటర్స్ ప్రకాష్ .దర్శన్ తదితరులు పాల్గొన్నారు

## హన్మకొండ డిఐఓ కు వినతి పత్రం ఇచ్చిన ప్రవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం

### ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి



హసన్పర్తి, జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య ). హనుమకొండ డిఐఓ కార్యాలయంలో గురువారం హనుమకొండ డిఐఓ గోపాల్ కు వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగింది అని, దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ మరియు పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని హనుమకొండ డిఐఓ గోపాల్ ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెంతల అశోక్ రెడ్డి, జక్కుల రాజు, లెక్కల రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, జనగాం శివ, కందకట్ల నరేందర్, ఐలి కర్ణాకర్, సందీప్, జయపాల్ రెడ్డి, డబ్బుటా మహేష్, వెంకట్, కనకరాజు, బిక్షపతి, శ్రీరామ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, రుక్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ వర్ధంతి వేడుకలు





తరిగొప్పుల జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య) గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం సభ్యులు సూచించారు గాంధీజీ వర్ధంతి నీ పురస్కరించుకొని తరిగొప్పుల మండల కేంద్రంలోని బస్టాండు చౌరస్తాలో గురువారం రోజున గాంధీ విగ్రహం వద్ద శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు వారి సూచించిన మార్గంలో యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిక్షపతి లక్ష్మీనారాయణ మా శెట్టి వేణుగోపాల్ నాగ బండి రాజేశం కనకయ్య రాజేందర్ సందీప్ నరేందర్ జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు.



హసన్పర్తి, జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య). గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ లోని హనుమాన్ నగర్ ఫేజ్ 1 కాలనీలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు జాతి పీత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆర్ ఎస్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఆరు గ్యారంటీల పేరు తో కాల యాపన చేస్తూ డైవర్షన్ రాజకీయాలకు తెరలేపి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి బుద్ధి రావాలని మహాత్మా గాంధీ చిత్రపటం వద్ద మౌనం పాటించి నిరసన తెలిపినట్టు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మొట్ల మనోహర్, శ్రీనివాస్, సంతోష్, రాజ్ కుమార్, వెంకటేష్, రవి కిరణ్, శ్రీకాంత్, సుభాష్, జగన్, వంశి, తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తి సుజాత విద్యా నికేతన్ హైస్కూల్లో

# స్వయం పరిపాలన దినోత్సవం






హసన్పర్తి, జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య). హసన్‌పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవము, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశము పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్, గురుమూర్తి శివకుమార్, గౌరవ అతిథులుగా నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్ రావు, రిటైర్డ్ టీచర్ శ్రీ బండ కాళిదాసులు హాజరైనారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి వారి అనుభవాలను తమ ఉపన్యాసముల ద్వారా తెలిపినారు. ఉపాధ్యాయ వృత్తి లోని సాధక బాధకాలను స్వయంగా ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలుసుకున్నామ న్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో మేధమోదనంతో తరగతి గదిలోని విద్యార్థుల స్థాయి కనుగుణంగా విద్యా బోధన చేస్తూ వారిలో ఉన్న నిగూఢమైన సృజనాత్మకతను వెలికి తీసి ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఎంత కష్టపడతారు స్వయంగా తెలుసుకున్నామని తెలియజేసినారు. ఈ పాఠశాలలో 13 సంవత్సరముల నుండి చదువుకుంటూ ఈ పాఠశాలను వదిలి వెళ్లాలంటే చాలా బాధగా ఉన్నదని మాకు విద్యాబుద్ధులు నేర్పి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించిన గురువులను తోటి విద్యార్థులను ఎన్నటికీ మర్చిపోమని, జీవితంలో ఇంకా పై స్థాయికి ఎదగడానికి ఈ పదవ తరగతి తొలి మెట్టు అని మేమంతా కష్టపడి ఉపాధ్యాయులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదవ తరగతిలో అత్యున్నత మార్కులు సంపాదించి పాఠశాలకు ఉపాధ్యాయులకు మా తల్లిదండ్రులకు పేరు తెస్తామని మాకు ఈ సుజాత విద్యానికేతన్ పాఠశాల దేవాలయం లాంటిదని ఈ దేవాలయము మా జీవిత గమ్యానికి బాటలు వేసిందన్నారు. చదువుతోపాటు అనేక సహ పాఠ్యాంశాలను పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే విధంగా చెట్లు నాటడం, మట్టి గణపతి విగ్రహముల తయారీ ఉచిత పంపిణీ, జల సంరక్షణ, కాలుష్య రహిత దీపావళి, హోలీ పండుగలు, డ్రాయింగ్, పెయింటింగ్ వ్యాసరచన ఉపన్యాస పోటీలలో జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలలో మమ్మల్ని నిలబెట్టిన మా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసినారు. అనంతరము ముఖ్య అతిథులుగా విచ్చేసిన 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్ గారు మాట్లాడుతూ.. విద్యార్థుల యొక్క సందేశముల ద్వారా పాఠశాల యొక్క గొప్పతనం విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే విషయంలో రాజీలేని కృషి చేస్తూ 42 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. జీవితంలో ఉన్నత స్థాయిలో నిలబెట్టడం సామాన్యమైన విషయం కాదని, అందుకు కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను అభినందిస్తున్నామని తెలిపినారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన శ్రీ జ్ఞానేశ్వర్ గారు మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఇష్టంగా చదివి రాబోయే పదవ తరగతి పరీక్షలో అత్యున్నత మార్కులు సాధించి జిల్లా స్థాయిలో పాఠశాల పేరును ప్రథమ స్థానంలో నిలపాలన్నారు పదవ తరగతి తరువాత కళాశాల స్థాయిలో క్రమశిక్షణతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని కోరినారు శ్రీ బండ కాళిదాసు రిటైర్డ్ టీచర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలలో తప్పులు లేకుండా రాసి ఒక కాల పట్టిక పెట్టుకుని చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మీరందరూ మీ పాఠశాల జీవితాన్ని నెమరు వేసుకుంటూ మీరు పాఠశాలలో పొందిన అనుభూతిని అనుభవాలను తెలియజేయడం చాలా ఆనందం కలిగినదన్నారు. ఉన్నత చదువులకు వెళ్తున్న మీరు కొన్ని జాగ్రత్తలు పాటించాలని టీవీలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకొని ఇంటర్మీడియట్ విద్య క్లిష్టమైనదని ఆ దశను దాటితే మీరు ఉన్నత విద్యలో పై స్థాయికి వెళతారన్నారు. ఈ పాఠశాల స్థాపించిన మేడం ఊర్మిళాదేవి చిరస్మరణీరులన్నారు. వారి అడుగుజాడలలో వారి కుమారులైన పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ గారు పాఠశాలను విజయపథంలో నడిపించడం చాలా గర్వకారణమని కొద్ది సంవత్సరాల్లోనే ఈ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు ముస్తాబై అంగరంగ వైభవంగా విద్యా సదస్సులను నిర్వహించే విధంగా ఉండాలని ఆకాంక్షించినారు. అనంతరము పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోట శాంతరాం కర్ణ మాట్లాడుతూ.. అందరి సహకారంతో పాఠశాల నిర్వహిస్తూ నిరంతరం విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధిని ఆకాంక్షించారు. వారికి క్రమశిక్షణ సహ పాఠ్యాంశములు పర్యావరణహిత కార్యక్రమాలను బోధిస్తూ వారికి జీవన నైపుణ్యాలను నేర్పుతూ ఉత్తమ పౌరులుగా ఎదగడానికి కృషి చేస్తూ ఉన్నామని ఇకముందు కూడా ఎక్కడా రాజీ పడకుండా నిరంతరం విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని తెలిపినారు. తదనంతరం స్వయం పరిపాలన దినోత్సవం లో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, వెంకట్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, అచ్యుత్ రెడ్డి, రాధాకుమారి, సబిహా, అరుణ, సుచిత్ర, జి.సంధ్య, ఎస్.సంధ్య, ప్రవళిక, మౌనిక, దేవిక, భవాని, సుధారాణి, లావణ్య, గీత పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి నర్సంపేట కన్వీనర్ గా మహాదేవుని జగదీష్



నర్సంపేట, జనవరి 30, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ జిల్లా నర్సంపేట మేర సంఘం కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం లో చింతకింది కుమార్ స్వామి ఆధ్వర్యంలో షేర్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సంపేట కు నూతన బీసీఅడ్ హక్ కమిటి ఏర్పాటు చేశారు, కన్వీనర్ గా మహాదేవుని జగదీష్ ,కో కన్వీనర్ లు గా గిరగాని సాంబయ్య,సిలువేరు కొమ్మాలు,ఓర్సు సాంబయ్య, రామగిరి రవికుమార్,గొలనకొండ రవి, బైరాగి రంగయ్య,ఆకారపు మోహన్,సిరిమల్లె నరెందర్, డాక్టర్ చలం,కె రమణాచారి,సంగెపు ఎల్లేశం లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఇప్పుడున్న 42 శాతం రిజర్వేషన్ కాకుండా జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తన ఎన్నిక కు సహకరించిన ముఖ్య అతిథులకు, బీసీ కుల సంఘాలు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేసిన మహా దేవుని జగదీష్. ఈ కార్యక్రమంలో అడ్డగట్ల యువరాజు, కమ్మాల.వెంకన్న, కె.అరుణ, సిహెచ్,స్వప్న, జి,పద్మ, ఎం శ్రీలత, కొల్లూరి లక్ష్మినారాయణ, పంజాల రమేష్, గుంపెల్లి మునీశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదుకు చేరిన పారిశుద్ధ కార్మిక కుటుంబాల గోస

నర్సంపేట, జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):కార్మికులకు కనీస వసతులు కల్పించాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ కి వినతి పత్రం అందించిన పారిశుద్ధ కార్మిక కుటుంబాలు. నర్సంపేట మున్సిపాల్టీ పరిధిలోని కార్మిక కుటుంబాలు నివసిస్తున్న 16,23,24 వార్డులలో కనీస వసతులు లేవు. రోడ్లు, మంచినీటి సౌకర్యం, డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందని,దోమల నివారణ చర్యలు లేవు అని,కోతుల,కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఎన్ని అర్జీలు పెట్టుకున్న మా బాధను పట్టించుకునే వారు,మీము పరిశుద్ధ పనులు చేస్తామని మా పై చులకన భావం ఉంది అందుకే మా పరిసర ప్రాంతాలలో కనీస వసతులు కల్పించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. అని బాధపడుతూ బుధవారం రోజున హైదరాబాదులోని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో ఉన్నత అధికారులు కలిసి వినతిపత్రం అందించారు కార్మిక కుటుంబాలు.

# 420 హామీలు అమలు చేయాలి

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు**

**మాజి ఎంపిపి నల్ల మనోహర్ రెడ్డి.**



నర్సంపేట, జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):రేవంత్ సర్కారుకు కనువిప్పు కలిగే విధంగా చూడాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చిన నర్సంపేట బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ కమిటీ, ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు %డ% మాజి ఎంపిపి నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరగింది అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అన్ని హామీలు అమలు పూర్తి చేస్తామని చెప్పి నేటికీ 420 రోజులు పూర్తయిన ఇచ్చిన 420 హామీలు అమలు కాలేదని అన్నారు.గాంధీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో , సుబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో మహాత్మక కార్యక్రమాలు కేసీఆర్ ప్రభుత్వం అందిస్తే,గాంధీ ఆశయాలతో పుట్టిన పార్టీ మా పార్టీ అంటూ చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలన్నీ హామలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి,నాయని వేణు చందు, పైసా ప్రవీణ్, బీరం నాగిరెడ్డి,చుక్క అనిల్, మంద ప్రసాద్, పెండెం వెంకటేశ్వర్లు, దేవోజు హేమంత్ నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న వేసవి లో మెరుగైన నాణ్యమైన విద్యుత్



**- విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ నరేష్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య ):రానున్న వేసవి లో మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించాలని జిల్లా విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జే.నరేష్ అన్నారు.జిల్లా విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో జిల్లా విదుత్ నోడల్ ఆఫీసర్ డి .శ్రీధర్,సెక్షన్ ఇంజనీర్స్ సబ్ డివిజన్ / డివిషనల్ ఇంజనీర్స్ తో భేటీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి లో అంతరాయాలు లేకుండా రానున్న లోడ్ కు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు నియంత్రికలు ట్రాన్స్ఫార్మర్స్, ప్రత్నామ్నాయ నియంత్రికలు ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఓవర్లోడ్ ట్రాన్స్ఫర్మర్స్ మొత్తం 349 గుర్తించడం జరిగిందన్నారు.మున్సిపల్ టౌన్స్ వారీగా అర్బన్ ఏరియా లో మహబూబాబాద్ టౌన్-30,డోర్నకల్ టౌన్-22, తోర్రుర్ -14, మరిపెడ-17, కేసముద్రం-13మండలలా వారీగా ,గూడూరు-25 ,ఇనుగుర్తి-14 ,కొత్తగూడ -18, కురవి-39, సెరోల్ -22 గార్ల -27,బయ్యారం కొత్తపేట-30, పెద్దవంగరా-21,చిన్నగూడూర్-18, దంతలపల్లి-21, నెల్లికుదురు-31,నర్సింహులపేట-22,ఇంకా రురల్ సెక్షన్స్ ల లో 55 గుర్తించట మైనది.ఓవర్లోడ్ ట్రాన్స్ఫార్మర్స్ లో93 ట్రాన్స్ఫార్మర్స్ ఫీల్డ్ లో ఛార్జ్ చేయటం జరిగిందన్నారు.మిగిలిన ట్రాన్స్ఫార్మర్స్ కి సమ్మర్ ఆక్షన్ ప్లాన్ ప్రోగ్రాం లో భాగంగా , ఫిబ్రవరి, మార్చ్ నెలల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించటం జరిగిందన్నారు.ఓవర్లోడ్ ఫీడెర్స్ గుండ్రాతిమడుగు గుర్తించి, లోడ్ బిఫ్ర్యాట్ చేతం కొరకు ఎస్టిమేట్ ఐంది టెండర్ ప్రాసెస్ లో ఉంది.11 కెవి ఫీడెర్స్ అల్లిగూడెం,వేమునూర్ లోడ్స్ బిఫ్రేకషన్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.సుబ్స్టేషన్స్ లో ఓవర్లోడ్ గుర్తించి అదనంగా పవర్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయటానికి తగిన ఎస్టిమేట్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అయ్యగారిపల్లి 8ఎంవిఏ,ఎల్లంపేట సుబ్స్టేషన్ ,జంగిలిగొండ, గుండ్రాతిమడుగు, తోడేళ్ళగు డెం సుబ్స్టేషన్స్ పవర్ ట్రాన్స్ఫార్మర్స్ పెట్టనున్నట్లు ఎస్ ఈ నరేష్ తెలిపారు.ఈ కార్యక్రమం లో టెక్నికల్ డి ఈ పెద్దిరాజం, తొర్రుర్, మహబూబాబాద్ డి ఈ , మధుసూదన్,విజయ్,అసిస్టెంట్ డివిషనల్ ఇంజనీర్ కమర్షియల్ రాజ్యాలక్ష్మి,ఏడి ఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాడీవేడిగా మరిపెడ మండల సామాజిక తనిఖీ



**- తొలిరోజు 26 గ్రామాల ఆడిట్ వివరాల లెక్కలు**

**- నేడు సామాజిక తనిఖీ 18 జీపీలు**

**- వీడియో రికార్డింగ్ తో 14విడత సామాజిక తనిఖీ**

మరిపెడ,జనవరి 30,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ 14వ విడత సామాజిక తనిఖీ (ఇన్ హౌస్) గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగింది. వారం రోజుల పాటు మండలంలోని 44జీపీల తాలూక ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులు,గ్రామాల్లో జరిగిన సాధారణ,ఉపాధి పనుల తాలూకు వివరాలు ఆడిట్ అధికారులు రికార్డు చేశారు. అనంతరం అన్ని జీపీల్లో 2023-2024 ఏడాదికి సంబంధించి పనుల గురించి వివరాలు సేకరించి, గ్రామసభల ద్వారా చెల్లింపులు పనులు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు.గురువారం నిర్వమించిన ఇన్ హౌస్ వేదికగా జిల్లా అధికారులకు ఆడిట్ అధికారులు గ్రామసభల్లో జరిగిన వివరాలు,నమోదైన లెక్కలను అవకతవకలను విడియో రికార్డింగ్ సమక్షంలో వివరించారు.తొలి రోజు 26 జీపీలకు సంబంధించి సామాజిక తనిఖీ పూర్తి కాగా, మిగతా 18 జీపీల తనిఖీ నేడు ఉంటుందని డీఆర్డీవో పీడీ మధుసూదన్ రాజు తెలిపారు.ఈ తనిఖీలో చాలా వరకుగ్రామాల్లో అవకతవకలు ఉన్నాయని, రేపు తనిఖీ పూర్తి అయ్యాకా వివరాలు తెలుపుతామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధన్సింగ్,ఇన్ చార్జి ఎంపీడీవో కనకదుర్గ,డీవీసీ మన్మోహన్, అంబుడ్స పర్సన్ ఆదామ్, ఎస్ఆర్పీలు చెన్నకేశవులు, కొమరయ్య,ఏపీవో మంగమ్మ,ఎంపీవో సోమ్లా నాయక్,ఆడిట్ అధికారులు, కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీగాంధీల చెరనుండి ప్రజలను కాపాడాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత



**మోసపూరిత ప్రభుత్వం ప్లకార్డులతో**

**నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేతలు**

నెల్లికుదురు జనవరి 30 మెజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420రోజులు గడిచినప్రజలకు మేలు చేసిందిఏమీ లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మండల పార్టీ అధ్యక్షులువెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మోసపూరిత పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకిస్తూ ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ప్రభుత్వంఏర్పడినతర్వాత అమలు చేయడంలోప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిఅన్నారు.బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ప్రతి పంటకు రైతుబంధు అందిందని,కాంగ్రెస్ పాలనలో ఇంతవరకు రైతు భరోసా అందింది లేదనిఎద్దేవా చేశారు.ప్రజలనుమోసం చేసే ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఊరుకోదనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గూండా వెంకన్న,మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,మాజీ ఎంపీటీసీల ఫోరంమండల అధ్యక్షుడు అనిల్ గౌడ్,మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు భీముడునాయక్,నాయకులుబొల్లెపల్లి శ్రీనివాస్,బిక్కు నాయక్,బొల్లు మురళి,మాన్సింగ్,హనుమంతు,సూర్య ప్రకాష్,ఆవుల సాయిమల్లు,బత్తిని అజయ్,బిఆర్ఎస్ యూత్ నాయకులు హెచ్ అశ్విన్,తూళ్ళ వివేక్,ఎడ్ల మహేష్,కారం ప్రశాంత్,గడ్డం రాము,కదారి వెంకటరమణ,శివరాత్రి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత పెంపుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**- సీఆర్పీ దోమల సత్య శ్రీనివాస్**

**- చిల్లంచర్ల గ్రామంలో ఔవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ సర్వే**

మరిపెడ,జనవరి 30,మేజర్ న్యూస్(సూర్య):అక్షరాస్యత పెంపుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని,బడి ఈడు సమయంలోనే పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సీఆర్ దోమల సత్య శ్రీనివాస్ అన్నారు.గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో ఔవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ 6 నుండి 14 సంవత్సరాల పిల్లలు బడిలో ఉండాలని ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామంలో బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని,పిల్లలతో పనులు చేయించుకొని వారి భవిష్యత్తు నాశనం చేయొద్దన్నారు.చదువు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు.ప్రైవేటకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు,అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఉచిత పాఠ్య పుస్తకాలు,



యూనిఫామ్లు,మధ్యాహ్న భోజనంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.బడి ఈడు సమయంలోనే పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి అక్షరాస్యత పెంపుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సంపత్,వెంకట్రెడ్డి,శ్రీశైలం, సంతోషి,సుధ,లావణ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న హామీలు ఏమైనట్టు





**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాడుతా**

**నా ప్రాణం ఉన్నంత వరకు పేద ప్రజల కోసమే నిలబడుతా**

వరంగల్ ప్రతినిధి జనవరి30 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన హామీ లు మాత్రం నెరవేర్చలేదని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు.మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వరంగల్ తూర్పు లో రైల్వే స్టేషన్ సమీపంలోని గాంధీజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈ మోసపూరిత కాంగ్రెస్ పాలనా పై గాంధీ విగ్రహానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం నరేందర్ మాట్లాడుతు వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయకపోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు వైఫల్యాలను ఎండ కట్టాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.2 లక్షల రుణమాఫీ కోసం రైతుల పక్షాన పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణమాఫీ చేశారు.వరంగల్ తూర్పు లో కొందరు నాయకులు చిల్లర మాటలు మాట్లాడుతు నాపై బురద చల్లాలని చూస్తున్నారని వారి బాగోతం మొత్తం రెండు మూడు రోజుల్లో బయట పెడతామన్నారు.

వరంగల్ తూర్పు లో అభివృద్ధి లేదని,తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ను గద్దె దించే వరకు కొట్లాడుతునే ఉంటా, నా చివరి శ్వాస వరకు పేదల పక్షాన నిలబడుతా అని నరేందర్ అన్నారు.

ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేష్ బాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేర(దర్జీ) సంఘం క్యాలెండరు ను ఆవిష్కరించిన బస్వరాజు సారయ్య



వరంగల్ ప్రతినిధి జనవరి30 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా మేర సంఘం మండల అధ్యక్షులు సోమ మధుకర్ ఆధ్వర్యంలో 2025 క్యాలెండరు ను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ మండల అధ్యక్షులు సోమా మధుకర్ సంఘం నాయకులు తో కలిసి వినతి పత్రాన్ని సారయ్య కు అందచేశారు.మేర కులస్తుల లో ఉన్నటువంటి నిరుపేదలకు ప్రభుత్వ పథకాలను ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అనంతరం మేర కులస్తుల సమస్యలపై సారయ్య మాట్లాడుతు మేర కులస్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మేర కులస్తులు ఇప్పటికే వెనుకబడి ఉన్నారని ప్రభుత్వంతో మాట్లాడి నిరుపేదలైనటువంటి మేర కులస్తులకు ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలు ఇస్తామన్నారు.ఈ సందర్భంగా మేర సంఘం మండల అధ్యక్షులు సోమా మధుకర్,సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మేర సంఘం నాయకులు గూడూరు బాలాజీ,సోమ హనుమాన్,సూర్య సాగర్, కీర్తి రాజేంద్రప్రసాద్, మునిగాల గణేష్,బొలకొండ కృష్ణ,నోముల లక్ష్మణ్,జపట వీరన్న,రాజు,కోటి,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత వర్ధంతి



కేసముద్రం,జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ అహింసా విధానాన్ని ఆచరిస్తూ వారి ఆశయా లను నెరవేర్చ డానికి అందరూ కలిసి ప్రపంచం లోనే భారత దేశాన్ని శాంతియుత దేశంగా నిర్మించాలని ఈ సందర్భంగా కోరుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధనలో జాతిపిత మహాత్మా గాంధీ ముఖ్య భూమికను రాబోయే తరాలకు తెలియ జేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,జిల్లా నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి ,మహిళ పట్టణ అధ్యక్షురాలు ప్రభురాణి, మండల నాయకులు తరాల వీరేష్ యాదవ్, ఎ.విజేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రియాజ్ ఖాన్,ఎండి తాజుద్దీన్, మహమ్మద్ నవాజ్ అహ్మద్, కొండా సురేష్, తరాల సుధాకర్, బనిశెట్టి వెంకటేష్,సామల నరసయ్య,అల్లం నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి సన్మానం

**చిలువేరు సమ్మయ్య గౌడ్**



కేసముద్రం,జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇటీవలే ఎన్నికైన మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ ను గురువారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అందరి సహాయ సహకారాలతో అందరినీ కలుపుకొని పార్టీ కోసం మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎర్రం శెట్టి అశోక్ కుమార్,తరాల వీరేష్ యాదవ్,యువజన నాయకులు రియాజ్ ఖాన్, బాసంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ళపల్లి జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం పరామర్శించి, ఆ కుటుంబాలకు భరోసా కల్పించడంతోపాటు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో చిలకమారి లక్ష్మీ నరసమ్మ, లాడే రాజేశ్వరరావు, బంగ్లా పల్లి గ్రామంలో గోనెల శంకర్, ఇస్సి పేట గ్రామంలో గాజుల మొగిలి గౌడ్, గుడిపాడు గ్రామంలో పాశంసది, వేములపల్లి గ్రామంలో గుత్తికొండ నర్సయ్యలు మృతి చెందగా ఆ కుటుంబాలను ఓదార్చారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ఆ కు తోట కుమారస్వామి, చిట్యాల వ్యవసాయ కమిటీ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, తక్కలపల్లి రాజు, ఎర్రబెల్లి పున్న%శీ% చందర్రావు, క్యా త రాజు రమేష్, యార అజయ్ రెడ్డి, మంగళపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

### ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలి

### - పీడీకి ఫిర్యాదు చేసిన ఎల్లంపేట గ్రామస్తులు



మరిపెడ,జనవరి 30,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ పథకాన్ని పక్కదోవ పట్టించిన ఫీల్డ్ అసిస్టెంట్ను వెంటనే తొలగించి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ గదిలో నిర్వహించిన సామాజిక తనిఖీ ఇన్ హౌస్ వేదికలో మహబూబాబాద్ పీడీ మధుసూధన రాజుకు యల్లంపేట గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లంపేట, లక్ష్మాతండా గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ మైసయ్య ఉపాధి హామీ పథకంలో కొన్ని గ్రూపులకు వారు పని చేయకుండానే వారికీ హాజరు వేసి వచ్చిన రూపాయలను ఆ గ్రూప్ వాళ్లతో పాటు అతనికి చెరిసగం పంచుకోవడం జరిగిందని,కొత్త జాబ్ కార్డులు ఇప్పిస్తామని చాల మంది గ్రామ ప్రజల వద్ద నగదు వసూలు చేసినట్లు ఆరోపించారు.అదే విధంగా గ్రామ పంచాయితీకి సంబంధించిన పలు పనులకు సంబంధించి అక్రమంగా బిల్లు ఎత్తుకోవడం జరిగిందని తెలిపారు. గతేడాది దసరా రోజున కూడా పని పెట్టి రాని వారికి కూడా మస్టర్లు రాసి పైసలు తీసుకున్నారని,ఒకటి,రెండు రోజులు పని చేసిన వారికీ ఐదు రోజులు మస్టర్లు రాసి ఆ డబ్బులను తను తీసుకోవడంజరిగిందని తెలిపారు.ఈ నెల 23వ తేదీన జరిగిన సోషల్ ఆడిట్ ఈ అక్రమాలు అన్ని నిజమేనని తేలిందని తెలిపారు. ప్రభుత్వ పథకాన్ని పక్కదోవ పట్టించిన సదరు ఫీల్డ్ అసిస్టెంట్ను వెంటనే తొలగించి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని పీడీ నీ కోరారు.ఈ కార్యక్రమంలో అశోక్,సత్యనారాయణ, బుచ్చిబాబు,వీరన్న, కొండల్రావు,మనోజ్,అనీల్, యాదగిరి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### రాబందు ప్రభుత్వాన్ని తరిమికోడదాం

### డోర్నకల్ భారాసనేతలు



డోర్నకల్ జనవరి 30: మేజర్ న్యూస్ (సూర్య)2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అమలుగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని డోర్నకల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆరోపించింది.ఈరోజు మహత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మండలంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మండల పార్టీ నాయకులువిద్యాసాగర్,మాజీ ఎంపిపి బాలు నాయక్ మాట్లాడుతూ డిక్లరేషన్ల పేరుతో,హామీల పేరుతో,గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని. వందరోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల,కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకమని ఆరోపించారు.
ఈ కార్యక్రమంలోసొసైటీ చైర్మన్ బిక్షంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ గూగులోత్ శ్రీను,మాజీకౌన్సిలర్లు పోటు.జనార్ధన్,శరత్,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తేజావత్ రమేష్,కాలా.యశోదర్ జైన్,కొత్త వీరన్న,బంధం.రవి,మాజీ కో ఆప్షన్ మెంబర్లు మారబోయిన రాంభద్రం, అజిత్ మియా,గౌస్, బిఆర్ఎస్ పార్టీ అనుబంధసంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కుష్ఠ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి



మరిపెడ,జనవరి 30,మేజర్ న్యూస్(సూర్య):కుష్ఠ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,క్షయపై అవగాహన కలిగి ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి నాయక్ అన్నారు.మరిపెడ మండల కేంద్రంలోని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గుగులోత్ రవి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ కుష్ఠ నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా గురువారం జాతీయ రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరిగే కుష్టు వ్యాధి సర్వే గురించి అవగాహన సదస్సు,కుష్ఠ బాధితులపై వివక్ష చూపబోమని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ కుష్టు వ్యాధి గాలి ద్వారా,సన్నిహిత సానిధ్య వల్ల ఒకరి నుండి మరొరికి మైక్రో బ్యాక్టీరియా లెప్రె మరియు మైకో బ్యాక్టీరియా లేపరోమాటుస్ అనేబ్యాక్టీరియా వలన వ్యాపిస్తుండన్నారు.వ్యాధి ప్రారంభ దశలో ఎటువంటి అంటు వ్యాధుల లక్షణాలను చూపించకుండా 5 నుండి 20 ఏళ్లు ఉంటుందని,వ్యాధి లక్షణాలు చర్మం మీద కందిన లేదా రంగు మారినమచ్చలు, స్పర్శ లేకపోవడం,చర్మంపై బొడిపెలు,పొడిబారిన, గట్టిపడిన చర్మం,కనురెప్ప వెంట్రుకలు,కనుబొమ్మలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతినడం,చేతి వేళ్లు, కాలివేళ్లు చిన్నగా అవడం, కండరాల బలహీనత, నరాల,శ్వాసనాళ క్షీణత ఉంటుండన్నారు.వ్యాధిని త్వరగా గుర్తించి 6 నుండి 12 నెలల వరకు చికిత్స తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి,హెల్త్ సూపర్వైజర్లు కృష్ణ.సుదర్శన్,ఆచార్యులు, లక్ష్మి,పల్లె దవాఖాన సిబ్బంది సాయిశ్రీ,సిరి, సతీష్,ఉపేంద్ర,సరిత, అఖిల,తరణి,ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ నీరయ్య, ప్రవీణ్,ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

### మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

### అర్పించిన నియోజకవర్గ ఇన్ఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూరు జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య) పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై
మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.మహాత్మా గాంధీ దేశానికి అందించిన అసమానమైన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అహింసా మార్గంలో నడుచుకుంటూ భారత స్వాతంత్ర్య పోరాటాన్ని విజయవంతం చేసిన మహోన్నత నాయకుడిగా గాంధీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.గాంధీ సిద్ధాంతాలను అనుసరించడం ద్వారా మాత్రమే సమాజంలో నిజమైన మార్పును తెచ్చుకోవచ్చు అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గాంధీ ఆలోచనలు, సిద్ధాంతాలు మరింత అవసరమైనవని అన్నారు. ప్రజా జీవితంలో సత్యం, అహింస, నైతికత, సమానత్వం వంటి విలువలను పాటించాలి అని ఆమె పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు పట్టణ నాయకులు, సీనియర్ ,, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి



### - శ్రీ నవతేష్ చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంలో

### - మాజీ వార్డు కౌన్సిలర్ వి ప్రగతి శ్రీపాల్ రెడ్డి

మరిపెడ,జనవరి 30,మేజర్ న్యూస్(సూర్య):యువత వ్యాపార రంగంలో రాణించాలని వాటిలో వస్తున్న లాభాల నష్టాలను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.గురువారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని శ్రీ నవతేజ్ చికెన్ సెంటర్ ను వారుప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా స్వతంత్రంగా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి బిజినెస్ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు.రానున్న కాలమంతా ఆర్థిక అసమానతలు ఉంటాయి కానీ ధైర్యంతో వాటిని ఎదుర్కోవాలని సూచించారు. అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ తగరం దయాకర్,రేస్ సతీష్ రెడ్డి,అలవాల ఉపేందర్, వెంకటేశ్వర్లు,కర్ణాకర్ రెడ్డి, సురేష్,సత్యనారాయణ, అయినాల పరశురాములు, వీరబాబు,వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

### ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న విద్యుత్ ఉద్యోగి



తరిగొప్పుల జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య)గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉత్తమ ఉద్యోగుల పురస్కారాల్లో భాగంగా ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అందించిన అసిస్టెంట్ లైనమెన్ అవార్డును తరిగొప్పుల మండల కేంద్రంలో పనిచేసే అసిస్టెంట్ లైన్మెన్ నీల ఆంజనేయులుకు కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు ఉత్తమ అవార్డు అందుకున్న ఆంజనేయులును తరిగొప్పుల మండలంలోని గ్రామస్తులతో పాటు సహచర ఉద్యోగులు శుభాకాంక్షలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రభుత్వ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని జిల్లా సిఈఓ పురుషోత్తం, జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ రఫీ లు అన్నారు. మహబూబాబాద్ జిల్లా పరిషత్ సూపరిండెంట్ మొహమ్మద్ ఆఫీస్ పదవి విరమణ మహెూత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడారు.పదవిలో ఉన్నప్పుడు చేసిన సేవలను పదవి విరమణ పొందిన రోజు గుర్తుకు వస్తుందని అన్నారు.ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.టి జి ఓ సహా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, కార్యదర్శి కొప్పు ప్రసాద్, టీజీవో నాయకులు సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



భీమదేవరపల్లి, జనవరి 30 (మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర యాదవ సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బరిగె రాజయ్య, ఉపాధ్యక్షులుగా బత్తిని శ్రీనివాస్, కార్యదర్శిగా కాల్వ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ డైరెక్టర్లుగా మర్రి దేవరాజ్, కాల్వ బిక్షపతి, పుట్ట మల్లయ్య, దాడి రాజు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ యాదవ కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికైన నూతన కమిటీ కి పలువురు అభినందనలు తెలియజేశారు.

### మహాత్మా గాంధీ జీవితం ప్రతి తరానికి స్ఫూర్తి దాయకం

### గాంధీ వర్ధంతికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



శాయంపేట,జనవరి 30,మేజర్ న్యూస్ సూర్య : జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రతి తరానికి స్ఫూర్తినిస్తాయని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలసి, ఆయన చిత్రపటానికి మాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సత్యం, అహింసలే ఆయుధంగా గాంధీ స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారని, జాతిపిత మార్గాన్ని అనుసరిస్తూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, ప్రపంచ రెడ్డి, రాజు, రాజేందర్, కట్టయ్య, వీరన్న, వాల్పదాసు రాము,లింగమూర్తి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### కాశిబుగ్గ లో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

### గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ సారయ్య



వరంగల్ ప్రతినిధి జనవరి30 మేజర్ న్యూస్ (సూర్య)జాతిపిత మాహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ కాశిబుగ్గ శివాలయం గుడి వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య.ఈ వర్ధంతి సందర్భంగా మహాత్మ గాంధీ భారత దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారు. యువత సన్మార్గంలో నడువడానికి గాంధీ సిద్ధాంతాలు ఆదార్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో 21వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,25.వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్,ధూపం సంపత్, జన్ను అరుణ్,జన్ను రవి,బిల్లా శ్రీకాంత్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరింటల రాజు,కోదాడ అనిల్, కరాటే ప్రభాకర్,చాగంటి శ్రీనివాస్,జన్ను శ్యామ్, ఎండి అమిన్,ఎండి ఇమ్రాన్,చంద్రమౌళి, వేణు,అంజయ్య,యాదగిరి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహాలకు బిఆర్ఎస్ నేతల వినతి పత్రాలు





### 420 హామీలు ప్రభుత్వ పాలనకు 420 రోజులు

### ఇటలీ గాంధీ లకు సత్యమేవ జయతే బోధించు మహాత్మా

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు రాకేష్ రెడ్డి

ధర్మసాగర్ జనవరి 30 (మేజర్ న్యూస్) రాష్ట్రంలోని కాంగ్రెస్ పరిపాలనకు నేటికీ 420 రోజులని వారిచ్చిన 420 హామీలను అమలుపరిచే జ్ఞానాన్ని ఇటలీ గాంధీ లకు బోధింపచేయాలని ఏనుగు రాకేష్ రెడ్డి కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం బి ఆర్ఎస్ నేతలు వినతి పత్రాన్ని సమర్పించారు. ధర్మసాగర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి, మండల కోఆర్డినేటర్ లాల్ మొహమ్మద్ నేతృత్వంలో నేడు వినతి పత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి తుగ్లక్ పాలన కొనసాగిస్తుందని వారు విమర్శించారు. కాంగ్రెస్ గాంధీలు మనసు మార్చుకుని రాష్ట్ర నాయకులకు సత్యమేవ జయతే అనే గాంధీజీ నినాదాన్ని అర్థమయ్యేలా సత్యమునే బోధించాలని అబద్ధపు బోధలు చేయరాదని వారు కోరారు. 420 హామీలకు 420 రోజుల కాంగ్రెస్ పాలనకు ఎలాంటి పొంతన లేకుండా ఉందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ హామీలను నిలబెట్టుకోవడానికి ఇతర పార్టీలపై బురద జల్లుతూ కాలయాపన చేస్తున్నారని మోసపూరిత కాంగ్రెస్ను స్థానిక సంస్థ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని వారు అన్నారు. 2023లో నిర్వహించిన ఎన్నికల్లో అధికారాలు రావడానికి ఎన్నో హామీలను ఇచ్చి నీడ ఆ హామీలను ఇవ్వడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్యారంటీల పేరుతో, డిక్లరేషన్ ల పేరుతో అమలు చేయలేని అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ స్వరాష్ట్రాన్ని సాధించిన బి ఆర్ఎస్ పార్టీ సబ్బండ వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా మార్చి దేశంలోనే ఆదర్శవంత రాష్ట్రంగా యునెస్కో చేత ప్రశంసలు పొందిందని వారు గుర్తు చేశారు. అలాంటి రాష్ట్రంలో నేడు పూటకో మాట మాట్లాడుతూ మంత్రుల మధ్యనే సయోధ్య లేక ఇచ్చిన హామీలు అమలు చేయలేక పనికిరాని అంశాలపై కాలయాపన చేస్తుందని విమర్శించారు. సర్పంచులు లేకుండా గ్రామ సభలు నిర్వహించడం ఒక కాంగ్రెస్ కే సాధ్యమైందని వారు ఎద్దేవా చేశారు. గ్రామ సభల్లో తిరుగుబడుతున్న ప్రజలను కంట్రోల్ చేయడానికి పోలీసులు ఉపయోగించు కోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ప్రజలు పోలీసుల లాఠీలకు తూటాలకు ఎదురుపోయి తెలంగాణ సాయుధ పోరాటం చేశారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చైనా వస్తువులు ఉన్నాయని ఆయన విమర్శించారు. అధికారంలోలేక కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు ఆగమాగం అయ్యిందని అందుకోసమే అమలు గాని హామీలను ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జ్ కర్రసోమిరెడ్డి, మండల కోఆర్డినేటర్ లాల్ మహమ్మద్ తో పాటు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బొడ్డు ప్రభుదాస్, మండల పార్టీ మాజీ అధికార ప్రతినిధి బేరే హరీష్, బొడ్డు ప్రతాప్, విజయ్, రమణాకర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం





### -సత్వర చికిత్స తో కుష్టు వ్యాధిని నిర్మూలించవచ్చు

### -మండల అభివృద్ధి అధికారి వీరబాబు

కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):సమాజంలో ముందస్తు అవగాహన, సత్వర చికిత్స తో కుష్టి వ్యాధిని నిర్మూలించవచ్చునని, తద్వారా భారతదేశం నుండి కుష్టు వ్యాధిని ప్రారదోల వచ్చునని, మండల అభివృద్ధి అధికారి వీరబాబు అన్నారు.కుష్టురహిత సమాజ నిర్మాణం లో అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. గురువారం కురవి మండల కేంద్రములో మండల పరిషత్ కార్యాలయం లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ కుష్టు నిర్మూలన అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు.అవగాహన సదస్సులో వీరయ్య మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న సమాజ నిర్మాణంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని , అప్పుడే సమాజాభివృద్ధికి ఆస్కారం ఉంటుందని , ముందు తరాలు ఆ ఫలాలను అనుభవిస్తారని తెలియజేశారు. అనంతరం బలపాల కురవి వైద్యాధికారులు డాక్టర్ విరజిత, డాక్టర్ స్రవంతి ,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఎల్లయ్య సంయుక్తంగా మాట్లాడుతూ జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.15 రోజులుమండలపరిధిలోని ప్రతి గ్రామపంచాయతీలో, ప్రతి పాఠశాలలో, ప్రతి గ్రామంలో కూడా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ వ్యాధి మైక్రో బ్యాక్టీరియాల్ లెప్రయ్ అనే బ్యాక్టీరియా తుమ్మటం దగ్గ టం వలన వ్యాపిస్తుందని , దీనికి బహుళ ఔషధ చికిత్స తో నిర్మూలించి వచ్చునని , దీని చికిత్స కాలం 6 నుంచి 12 నెలలు ఉంటుందని , ఇది పూర్తిగా నిర్మూలించే వ్యాధని తెలియజేశారు. పీహెచసీ స్థాయిలో సబ్ సెంటర్ స్థాయిలో గ్రామస్థాయిలో పారామెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఉద్యోగ విధులలో భాగంగా లెప్రసీ కేసులను గుర్తించి వారికి చికిత్స అందించే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో కురవి బలపాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు శ్రీహరి , భద్రమ్మ, హెచ్ ఈ ఓ గౌసుద్దీన్ , పి హెచ్ ఎన్ శోభా హెల్త్ సూపర్వైజర్లు రాజకుమారి, నీరజ , బలపాల , కురవి మహిళా, పురుష ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నెల్లికుదురు జనవరి 30 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన చల్లమల్ల గుట్టస్వామి(54) గత కొద్ది రోజులుగా చికిత్స పొందుతూమృతి చెందినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.గురువారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మధుడు గుట్టస్వామి ఇంటి ముందు ఉన్న చెట్లను చదును చేస్తుండగా పెద్దూరు నరసయ్య అతనిని నెత్తివేయడంతో కాళ్లకు దెబ్బలు తగిలిఆసుపత్రిలో చూయించుకున్నప్పటికీ నొప్పి తగ్గకపోవడంతోతిరిగి ఆస్పత్రిలో చేర్పించామని కిడ్నీ లివర్ పాడయ్యాయని డయాలసిస్ చేయాల్సి వస్తుందని డాక్టర్లు తెలపడంతో మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం కితరలించి చికిత్స చేస్తుండగా బుధవారం రాత్రి10బీ50 నిమిషాల సమయంలో మృతి చెందాడనితెలిపారు.నెట్టివేయడం కారణంగామృతి చెందాడ లేదాఅనారోగ్య కారణంగా మృతి చెందాడు అనే సందేహంలో మృతుడి భార్యహైమ ఇచ్చిన ఫిర్యాదు మేరకుఅనుమానాస్పద స్థితిలోమృతి చెందినట్లు కేసు నమోదు చేశామనిఎస్ఐ తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఏది?

**- పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి**





మరిపెడ,జనవరి 30,మేజర్ న్యూస్(సూర్య):నవంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సామాజిక విద్య,ఆర్థిక, ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు నేటికి రెమ్యునరేషన్ చెల్లించకపోవడం శోచనీయమని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష, కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని జిల్లాలలో సర్వే నిర్వహించిన ఉద్యోగ ఉపాధ్యాయులకు వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లాలో నగదు జమ కాలేదని అన్నారు.ఈ జిల్లాలో కూడా జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి సర్వే నిర్వహించిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ను వారి ఖాతాలలో జమ చేయాలని కోరారు.రెమ్యునరేషన్ తో పాటు పనిచేసిన రోజులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు కూడా జారీ చేయాలని వారు కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, మేక వెంకటేష్**



కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ అన్నారు. గురువారం ఏఐఎస్ఎఫ్ కురవి మండల సమితి ఆధ్వర్యంలో మండలంలోని మోదుగుల గూడెం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో పెండింగ్లో ఉన్నటువంటి కిచెన్ షెడ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న వేళ ఉపాధ్యాయులందరూ అందుబాటులో ఉండి వారికి సలహాలు సూచనలు అందించాలని కోరారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, ప్రకాష్, లింగేశ్వర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి.

**-బిఎస్పి జిల్లా ఇంచార్జి ఎల్ విజయ్ కాంత్.**

కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):సీరోలు మండల కేంద్రం కు చెందిన తగరం ఉప్పలయ్య పై దాడి చేసిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని బియస్పి జిల్లా ఇంచార్జి యల్ విజయ్ కాంత్ డిమాండ్ చేశారు. నలుగురు వ్యక్తులు దాడి చేయడం ద్వారా గాయపడ్డ తగరం ఉప్పలయ్య ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుకున్న ఆయన గురువారం ఫోన్లో మాట్లాడి పరామర్శించడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు. ఉద్దేశ్య పూర్వకంగా దాడి చేసిన దుండగులనేర చరిత్రను పరిశీలించి పోలీసువారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అంగరంగ వైభవంగా ట్.పి.ఓ.ఎస్ వార్షికోత్సవం




**విద్యార్థులు పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించాలి - ఎస్ఐ రామరావు**

కాజీపేట జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేటలోని సోమిడి గ్రామం లో గల తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథి కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రావెళ్ల రామా రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దలు మరియు క్రమశిక్షణతో కూడిన జీవన శైలిని కలిగి ఉంటారు. విద్యార్థుల అలవాట్లపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని, వారు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా చూడాలని వారు తల్లిదండ్రులను కోరారు. చాలా స్ఫూర్తిదాయకమైన కొన్ని పాటలను కూడా పాడాడు. ఈ సందర్భంగా చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ, అన్ని రంగాలలోని విద్యార్థుల అభివృద్ధిని సాధించి, ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చిదిద్దేందుకు మేము ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పాడుతా తీయగా ఫేమ్ యాగ ప్రియా పాల్గొని తన గాన ప్రతిభను కనబరచగా, ప్రేక్షకులు ఈ గాన విందును చాలా ఆనందించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల మెరిసే ప్రదర్శనలు ఇవ్వగా, తల్లిదండ్రులను చాలా ఆకర్షణీయంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ చైతన్య, డాక్టర్ తాళ్ల వరుణ్ చైతన్య, పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్జలున్నీసా, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డి.ఆర్. వేలు, ప్రిన్సిపాల్స్ డాక్టర్ జె వెంకటేశ్వరరావు, డాక్టర్ బేతి శ్రీనివాస్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉన్నారు.

## గుడుంబా తయారు చేసిన, విక్రయించిన కఠినచర్యలు.

**-ఎక్సైజ్ సీఐ చిరంజీవి**

**-గుడుంబా స్థావరాలపై అబ్కారీ దాడులు**

**-600లీటర్ల బెల్లం పానకం, 30లీటర్లగుడుంబా ధ్వంసం**

**-ఆరుగురిపై కేసు నమోదు**

కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):గుడుంబా తయారు చేసిన, విక్రయించిన కఠినచర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ చిరంజీవి అన్నారు. గురువారం సీరోల్ పోలీస్ వారి తో కలిసి మండలంలోని రేకుల తండా, తునికి చెట్టు తండా, వస్రం తండా, గుజిలీ తండా తండాల్లో గురువారం సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు. 600లీటర్ల బెల్లం పానకాన్ని, 30లీటర్ల సారాయిని ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. ఈ దాడులలో ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. కార్యక్రమం లో ఎక్సైజ్ సీఐలు నాగేశ్వరరావు, నీరజ, సీరోల్ ఎస్ ఐ సి హెచ్ నగేష్. ఎస్ఐలు చంద్రశేఖర్, మౌనిక, కిరీటి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## బేగావతు తండా లో భారీ చోరి..!



కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మోద్గులగూడెం శివారు బేగావతుతండా గ్రామ పంచాయతికి చెందిన భుక్యా మంగమ్మ, వీరన్న ఇంట్లో రూ 9 లక్షల రూపాయల నగదు దోచుకుపోయారని భాదితులు విలపిస్తూ తెలిపారు..ఈ సంఘటన విషయం తెలుసుకున్న సీరోలు ఎస్సై సిహెచ్ నగేష్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.

## లక్ష డప్పులు వేల గొంతుకలు విజయవంతం చేయండి



**నంది అవార్డు గ్రహీత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్**

టేకుమట్ల జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరిందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగి తీరాల్సిందే అని ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాద్ మహానగరంలో లక్ష డప్పులు వేల గొంతుకలు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సినీ గేయ రచయిత నంది అవార్డు గ్రహీత, ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిట్టపల్లి సురేందర్ హాజరై లక్ష డప్పులు వేల గొంతుకల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమం మహోన్నతమైనదని, అట్టి ఉద్యమానికి తెలంగాణ రాష్ట్రంలోని కవులు కళాకారులు, మేధావులు, విద్యావేత్తలు, ఆయా కుల సంఘాల పెద్దలు మద్దతుగా ఫిబ్రవరి ఏడవ తేదీన నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మాదిగ పల్లె నుండి డప్పు సంకనేసుకుని హైదరాబాదు మహానగరాన్ని చేరుకోవాలని నంది అవార్డు గ్రహీత, సినీ గే రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ యావత్ తెలంగాణ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిట్యాల మండల మాజీ అధ్యక్షులు బొజ్జపల్లి శంకరయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పాల శంకర్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు రాలె .రుణమాఫీ కాలె .
## మాజీ ప్రజా ప్రతినిధి బృందం బైక్ యాత్ర.
## హరిదాసు తండా మాజీ సర్పంచ్ భూక్యా విజయ్.



కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):రైతు బంధు రాలే, రుణమాఫీ కాలేదనే నినాదంతో కురవి మండలం, హరిదాసు తండా గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ భూక్యా విజయ్,తన మిత్ర బృందం బానోత్ వీరన్న, భూక్యా ప్రసాద్ లు గురువారం మండలంలోని పొల్లంపల్లి, స్టేషన్ గుండ్రాంతి మడుగు గ్రామాలలో బైక్ యాత్ర చేబట్టారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని వినూత్నంగా నిరసన కార్యక్రమం చేబట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని 48 గ్రామ పంచాయతీల ప్రజలకు తెలిసేలా ప్లకార్డులతో బైక్ యాత్ర చేస్తామని తెలిపారు.

## బిఆర్ఎస్ లో చేరిన బిజెపి నాయకులు



వరంగల్ ప్రతినిధి జనవరి30 మేజర్ న్యూస్ (సూర్య)వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.గురువారం మాజీ చీఫ్ విప్,బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యలయం లో మాజీ ఎమ్మెల్యే లు నన్నపునేని నరేందర్,పెద్ది సుదర్శన్ రెడ్డి తో కలిసి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతు బిఅర్ఎస్ పార్టీని,కేసిఆర్ ను నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరిని కంటికిరెప్పలా కాపాడుకుంటామని అన్నారు.బీజేపీ పార్టీ కి సంబంధించిన పత్రి సుభాష్, రాపర్తి శ్రీనివాస్,కోరుట్ల శ్రీనివాస్, పస్త కుమార్, తోట శ్రీధర్, రమేష్, రంజిత్, వీరన్న బిఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లావుల కుమార్ యాదవ్,స్థానిక నాయకులు కేతిరి రాజశేఖర్,పత్రి రాజశేఖర్, పస్తం యాదగిరి, జోరిక రమేష్,నేరెళ్ల రాజు,వీర భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మండల నాయకులను కలిసిన
## చాడా మరియా సురేఖ



వర్దన్నపేట.జనవరి30(మేజర్ న్యూస్ సూర్య)వర్దన్నపేట నియోజకవర్గం లో మండల గ్రామ స్థాయి టీడీపీ సీనియర్ నాయుకులను కలిసిన టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గం ఇంచార్జి చాడ మరియా (సురేఖ ) రానున్న రోజుల్లో టీడీపీ పార్టీ బలోపేతం చేసి మరియు గ్రామ మండల కమిటీ సభ్యత్వం వల్ల తెలుగుదేశం పార్టీని మరింత ముందుకు తీసుకుపోతూ . స్థానిక సంస్థల ఎన్నికల పోటీ విధి విధానాలపై చర్చ జరగాలని నాయుకుల తో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ లో తెలుగుదేశం జెండా ఎగురావేస్థ%శీ% అని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆరూరి కుమారస్వామి . బాబు తదితరులు పాల్గొన్నారు...

# సమర్థ నిర్వాహణ, సుస్థిర పథకాలు అనే అంశంపై బాల వికాస త్రాగునీటి శుద్ధీకరణ పథక కమిటీల మహాసభ

### ప్రజలకు సేవ చేయడం అనేది ఒక గొప్ప వరం అది బాలవికాస నిరూపించింది-
### కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపెల్లి రమణారెడ్డి
### భవిష్యత్ అవసరాలను ముందుగానే గుర్తించి, అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించి ప్రభుత్వాలకు స్ఫూర్తినిస్తున్న బాలవికాస-కాటిపెల్లి రమణారెడ్డి
### కరెంట్ బిల్లుల కారణంగా ప్రజా వాటర్ ప్లాంట్ల ఇబ్బందుల దృష్ట్యా 6బి కేటగిరి కింద విద్యుత్ అందించాలని అసెంబ్లీలో ప్రస్తావిస్తా- జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి




కాజీపేట జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట ఫాతిమా నగర్ లో గల బాల వికాస ఆధ్వర్యంలో సమర్థ నిర్వాహణ సుస్థిర పథకాలు అనే అంశంపై శుద్ధిత నీటి ప్లాంట్ల కమిటీ సభ్యులు మరియు ఆపరేటర్లతో భారీ మహాసభను బాలవికాస పీపుల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి సుమారు 2500 మంది కమిటీల సభ్యులు హాజరవడం జరిగింది. అట్టహాసంగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మహిళలు చేసిన నృత్యాలు, పాటలు అలరించాయి. బాల వికాస శుద్ధిత నీటి పథక మేనేజర్లు ప్రతాపరెడ్డి మరియు మధుసూదన్ రెడ్డి, పథకం సాధించిన ప్రగతిని నివేదించడం జరిగింది. అనంతరం వివిధ రంగాల్లో ప్రగతి సాధించిన శుద్ధిత నీటి ప్లాంట్ల కమిటీలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. బాలవికాస వ్యవస్థాపకురాలు బాల తెరిసా–జింగ్రాస్ కెనడా నుండి ప్రత్యేకంగా ఆన్లైన్ లో మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం సేవా దృక్పథంలో ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా కమిటీ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పథకాన్ని ఏర్పాటు చేయడం ఎంత ముఖ్యమో ఏర్పాటు చేసిన పథకాన్ని సమర్థవంతంగా నడపడం అంతకంటే ముఖ్యమని సూచించారు. శుద్ధిత మంచినీటిని అందించడంతోపాటు ఆ ప్లాంటు, దాని పరిసరాలు అంతా కూడా శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కమిటీలకు పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కే.వి. రమణారెడ్డి మాట్లాడుతూ: బాలమ్మ లాంటి బిడ్డ ఇక్కడ పుట్టడం వరంగల్ గడ్డ అదృష్టమన్నారు. వరంగల్ లో పుట్టి కెనడాలో స్థిరపడి సొంత గడ్డకి సేవ చేయాలనే ఆలోచన రావడం చాలా గొప్ప విషయమన్నారు. సామాజిక సేవలో ఉన్న ఆనందం మరెందులో దొరకదని, అలాంటి ఆనందాన్ని బాలమ్మ పొందడం చాలా సంతోషమన్నారు. భవిష్యత్ అవసరాలను ముందుగానే గుర్తించి, అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించి ప్రభుత్వాలకు స్ఫూర్తినిస్తున్న బాలవికాసని ఎంత పొగిడినా తక్కువే అన్నారు. సాధారణంగా గ్రామీణ ప్రాంత ప్రజల సంపాదనలో విద్యా వైద్యానికే ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుందని అటువంటి వైద్య ఖర్చులు లేకుండా బాలవికాస అతి తక్కువ ధరకే నీటిని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం ప్లాంట్ల నిర్వహణ కోసం విద్యుత్ చార్జీలు ఎక్కువ అవుతున్నాయని ఉచిత కరెంట్ అందించేలా ప్రభుత్వంతో మాట్లాడాలని కమిటీల సభ్యులు కోరగా... సాధారణంగా నేను ఉచితాలకు వ్యతిరేకం. కానీ, సేవ దృక్పథంతో కొనసాగుతున్న బాలవికాస వాటర్ ప్లాంట్లకోసం 6బి కేటగిరి కింద తక్కువ రేటుతో విద్యుత్ అందించాలని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలలో శుద్ధిత నీటి ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం లో ప్రముఖ పాత్ర పోషిస్తున్న బాలవికాస అభినందించారు. కమిటీలలో ఉన్నటువంటి సభ్యులు గ్రామస్థాయిలో మరింత దృఢంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బాలవికాస కేవలం శుద్ధిత నీటిప్లాంట్లకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషదాయకమన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో బాలవికాస చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కరెంట్ బిల్లుల కారణంగా వాటర్ ప్లాంట్లు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తన దృష్టికి వచ్చిందని కచ్చితంగా అసెంబ్లీ వేదికగా కరెంట్ సమస్య గూర్చి మరియు వాటర్ ప్లాంట్ల నిర్వహణకు సోలార్ సబ్సిడీ గూర్చి తప్పకుండా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. సోపార్– కెనడా డైరెక్టర్ శోభా కెనడా నుండి ఆన్లైన్ లో మాట్లాడుతూ సృష్టిలో నీరు చాలా ముఖ్యమైనదని అలాంటి నీటిని ప్రజలందరికి అందిస్తున్న కమిటీ సభ్యులందరికి అభినందనలు అన్నారు. బాలవికాస ద్వారా ఇప్పటికే 1650 గ్రామాల్లో శుద్ధిత నీటి ప్లాంట్లను ఏర్పాటు చేయగా సుమారు 650 గ్రామాల్లో సోపార్ సంస్థ దాతల ద్వారా ఏర్పాటు చేశామన్నరు. వాటర్ ప్లాంట్లలో ఉన్న ఇబ్బందులను కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు అధిగమిస్తూ పథకాన్ని సుస్థిరంగా నడిపించాలని సూచించారు

## విద్యాశిబిరం నిర్వహణ



కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):హైదరాబాద్ కు చెందిన వాయిస్ ఫోర్ గర్ల్స్ స్వచ్చంద సేవాసంస్థ వారి ఆధ్వర్యంలో ఐ టి డి ఏ టి డబ్ల్యూ ఏటూరునాగారం పాఠశాలలో బాలికల కోసం పది రోజుల విద్యా శిభిరం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం లో భాగంగా ఏ హెచ్ ఎస్ (జి )కురవిలో సోమవారం జి సి డి ఓ విజయ ప్రారంభించారు. ఈ సందర్బంగా విజయ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల విద్యార్థులు
విద్య నభ్యసించుటకు మొదటి దశలో బాలికల యుక్తవయస్సు, రుతుక్రమ ఆరోగ్యం ప్రాథమిక హక్కులు, హింస గురించి అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమం లో సంస్థ పూర్వ కోఆర్డినేటర్స్ అంజలి, శిరీష, స్వప్నకుమారి, హెచ్ ఎం బాబు, హెచ్ డబ్ల్యూ ఓ సునీత, అమర్సింగ్, వెంకన్న, జనార్ధన్, అనిల్, రవి, మంగీలాల్, గోవర్ధన్, శారద, బాలరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## -నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు
## -కురవి ఎస్సై గండ్రాతి సతీష్
## -ఆరు గ్రానైట్ లారీల సీజ్ .కేసు నమోదు



కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):గ్రానైట్ రవాణా దారులు నిభందనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. గురువారం మహబూబాబాద్ నుండి కురవి మీదుగా ఖమ్మం వైపు మానవ ప్రాణానికి ప్రమాదం జరిగే విధంగానిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్ తో రవాణా చేస్తున్న ఆఱు గ్రానైట్ లారీ లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నాగారం ప్రభుత్వపాఠశాలలో కుష్ఠు వ్యాధిపై అవగాహన సదస్సు



పరకాల రూరల్ జనవరి 30 మేజర్ న్యూస్ పరకాల మండలం నాగారం గ్రామంజెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో గాంధీ వర్ధంతి పురస్కరించుకొని జాతీయ కుష్ఠు నిర్మూలన దినము ను పురస్కరించుకొని పి. హెచ్ సి రాయపర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో నడికూడ మరియు పరకాల మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో కుష్ఠు వ్యాధి నివారణకై అవగాహనా సమావేశలు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా నాగారం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య స్కూల్ విద్యార్తుల తో మరియు ఉపాధ్యాయులతో కుష్ఠు వ్యాధి పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. తెల్లని స్పర్శ లేని మొద్దుభారిన మచ్చలు ఉంటే స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది ని సంప్రదించాలని మరియు పీహెచ్ సి ని సందర్శించాలని కోరారు. కుష్ఠు అనగానే ప్రజలు భయపడవలసిన అవసరం లేదని అన్నారు. సత్వర చికిత్స కలదని అన్నారు. బహుళ ఔషదా చికిత్స విధానం లో వ్యాధిని నిర్మొలించవచ్చని అన్నారు. ఈ సమావేశం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామాని సాంబయ్య మరియు ఉపాధ్యాయులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



కురవి జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య):సీరోల్ మండలం చింతపల్లి గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మహబూబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావతు సుధాకర్ లు లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను గురువారం అందజేశారు. కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్ చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు జెరిపోతుల మహేష్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ భూక్యసైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవుల నరేష్ సీతారాములు పామర్తి నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలంతా ఒక్కటైరాజకీయంగా ఎదగాలి మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య



నెల్లికుదురు జనవరి30మేజర్ న్యూస్(సూర్య) బీసీలంతా ఒక్కటై రాజకీయంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోనిగెస్ట్ హౌస్ లో హలో బిసి చలోవరంగల్ బిసిగర్జన పోస్టర్నికుక్కలఐలయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 78 సంవత్సరాల నుండి బీసీలు వెనుకబడి ఉన్నారని,బీసీలందరూఐక్యంగా ఉండిఅన్నిరంగాలలో ఎదగాలని అన్నారు.ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగేహలో బీసీ చలో వరంగల్ మహా గర్జననుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తోటరమేష్,నారబోయిన మల్లయ్య,తోటయ్యాకయ్య,దుస్స యాకయ్య,తోట సురేష్, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌమారదశలోఉండే విద్యా ఆవష్యాకత పై అవగాహన సదస్సు

దామెర:సూర్య(మేజర్ న్యూస్)గురువారం రోజున స్థానిక ఒగ్లాపూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాల విద్యార్థులకు సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో కౌమార విద్యపై అవగాహన కార్యక్రమం దామెర మండల విద్యాధికారి లకావత్ రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్వోదయ సంస్థ తరఫున శ్రీమతి ఇందిర హాజరై విద్యార్థులకు కౌమారదశలో వచ్చే శారీరక మార్పులు నైతిక పరమైన అంశాలు,సామాజిక నడవడికలో ఎదుర్కొనే అంశాలు ఎలా జయించాలో అంశాల వారిగా విద్యార్థులకు సూచనలు చేయడం జరిగింది.ఈ మధ్యకాలంలో విద్యార్థులుసెలఫోన్ ద్వారా చెడు అలవాట్లకు ఏ విధంగా ఆకర్షితులవుతున్నారో దానిద్వారా వారి రోజువారి జీవితంలో అనేక మార్పులు ఎలాచోటు చేసుకుంటున్నాయో, తెలుపుతూ,విషయాలపట్ల పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో మార్పు వస్తుందని విద్యార్థులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఏటువంటి చెడు వ్యసనాలకు బానిస కావద్దని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు చక్కని అవగాహన



కల్పించిన సర్వోదయ సంస్థ ఇచ్చిన సూచనలను ఏకీభవిస్తూ,మండల విద్యాశాఖ తరఫున ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సమ్మయ్య,మరియు పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ అజాద్ సైకిల్ యాత్రను ప్రారంభించిన పాగుల సారంగపాణి



స్టేషన్ ఘనపూర్, జనవరి30,మేజర్ న్యూస్ (సూర్య):బీసీ రాజ్యాధికారం కోసం తీన్మార్ మల్లన్న టీమ్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నుంచి ఖాజీపేట వరకు గురువారం చేపట్టిన బీసీ ఆజాద్ సైకిల్ యాత్రనుస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో మున్నూరు కాపుసంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కుటుంబ సమేతంగా ప్రతి గడపగడప కదలి రావాలని అన్నారు.ఈ యాత్రతో అగ్రవర్ణాల వెన్నులో వణుకు పుట్టేలా బీసీ కుటుంబాల మహా సమ్మేళనం ఉంటుందన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్య పెత్తనం అంతం చేసేందుకు బీసీల రాజ్యాధికారం సాధించేందుకు, బహుజనులే రాజ్యం ఏలేందుకు రాజకీయ యుద్ధభేరికి బీసీలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 2వ తేదీన వరంగల్ లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించే బిసి రాజకీయ యుద్ధభేరి ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి వెంకటేశ్వర్లు,తోట వెంకన్న,తోటసత్యం,అంబటి కిషన్ రాజు, తోట భిక్షపతి ,కొంతం శ్రీనివాస్,పొన్న రాజేష్, సత్తు రాజు,చిగురు సరితా,బొల్లు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ ఏఈ ఏడి

జఫర్ గడ్, జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య:గత ఆరు నెలల క్రితం మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని శివారు రైతుల బావల వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్సార్మం దొంగిలించడం జరిగింది. ఇట్టి విషయంపై సంబంధిత కరెంటు ఏఈకి విన్నవించడం జరిగింది. సంబంధిత అధికారులు రైతులకు మరల ట్రాన్స్ ద్వారా బిగిస్తామని బిగించడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని శివారు రైతులు యాతం సమ్మయ్య, బక్కం సతీష్ రైతుల రైతుల యొక్క సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది. మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు, రైతులకు మోటార్లకు సరఫరా చేసే విద్యుత్ ట్రాన్సార్మం యొక్క కాపర్ తీగను దొంగిలించడం జరిగింది. ఇట్టి విషయాన్ని సంబంధిత జఫర్గడ్ కరెంటు ఏఈ, డివిజన్ ఏడికి రైతులు విన్నవించడం జరిగింది. ఇట్టి విషయంపై ఏఈ, ఏడి మరలా మీకు విద్యుత్ ట్రాన్సార్మం బిగిస్తామని చెప్పడం జరిగింది. ఆరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యుత్ ట్రాన్సార్మం బిగించడం లేదని ఆవేదన వ్యక్తం



చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న, ఏఈ, ఏడి వెంటనే , రైతులకు విద్యుత్ ట్రాన్సార్మం బిగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి జఫర్గడ్ సబ్స్టేషన్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్ యాతం సమ్మయ్య బక్కం సతీష్ గాదె నాగయ్య

# ఉత్తమ అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపిన ఎస్ఈ వేణుమాధవ్



స్టేషన్ఘనపూర్,జనవరి30, మేజర్ న్యూస్(సూర్య):76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం జనగాం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ విద్యుత్ ఉద్యోగుల డిఈఈ వై.రాంబాబు, ఘనపూర్ టౌన్ ఏఏఈ పి.శంకర్, కొడకండ్ల ఇంచార్జ్ ఏఈ జి.రాకేష్, ఘనపూర్ టౌన్ లైన్మెన్ వాసం శ్రీధర్ లు ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకున్నారు. ఉన్నారు ఈ సందర్భంగా జనగాం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ టి.వేణుమాధవ్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కొరకు నిజాయితీగా పనిచేసే ప్రతిఒక్కరూ ఉత్తమ ఉద్యోగి అవార్డులకు అర్హులేనని అన్నారు. ఉద్యోగుల పనితీరుని బట్టి దశలవారీగా అందరికీ గుర్తింపు లభిస్తుందన్నారు. కనీ వినీ ఎరగని రీతిలో ఈ సంవత్సరం చాలా మంది విద్యుత్ ఉద్యోగులకు అటు సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, జనగాం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సంయుక్తంగా అందించిన అవార్డులు అందుకున్న సందర్భంగా ప్రతీ ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహితలను విద్యుత్ సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఓ జయరాజ్,ఏడిఈ పాల్వాయి రణధీర్ రెడ్డి,జెఎఓ నరసింహా రెడ్డి,ఉమ్మడి ఉద్యోగ సంఘాల నాయకులు 327యూనియన్ రాష్ట్ర ఉపాధ్యకక్షుడు చెట్టిపల్లి నరేందర్ రెడ్డి,జనగాం డివిజన్ అధ్యక్షుదు రవీందర్ రెడ్డి,ఘనపూర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఒడ్డేపల్లి యాదగిరి,బోసాని రాజ్ కుమార్,సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ మహమ్మద్ ఫయాజ్,బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎంజేపీ ఐనవోలు విద్యార్థులు




ఐనవోలు,30జనవరి(మేజర్ న్యూస్ సూర్య):నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఎంజేపీ ఐనవోలు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఐనవోలు పాఠశాల ఆవరణలో నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ స్థాయి (మండల స్థాయి)క్రీడా పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ఐనవోలుహూ క్రీడాకారులు పాల్గొని బహుమతులు సాధించారు. వాలీబాల్,షటిల్,రన్నింగ్ పోటీలలో బహుమతులు సాధించారు.ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా ఐనవోలు మండల ఎస్ఐ శ్రీనివాస్,ఎంఈఓ ఆనందం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని మానసిక ఉల్లాసన్ని పెంచుతాయని,ప్రతి ఒక్కరు ప్రతి రోజు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని,అలాగే యూవత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని వాహనాలపై వెళ్లేప్పుడు ఖచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు.అనంతరం క్రీడాకారులకు బహుమతులతో పాటు క్రీడా పరికరాలు ఎస్ఐ శ్రీనివాస్ యువజన సంఘం జాతీయ అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఐనవోలు ప్రధానోపాధ్యాయులు,పిడి కైలాష్ పాల్గొన్నారు.బహుమతులు సాధించిన క్రీడాకారులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ను పాఠశాల ప్రిన్సిపల్ తిరునగరి శ్రీలత,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బీసీ అజాద్ సైకిల్ యాత్రను ప్రారంభించిన పొగుల సారంగపాణి

స్టేషన్ ఘనపూర్, జనవరి30,మేజర్ న్యూస్ (సూర్య):బీసీ రాజ్యాధికారం కోసం తీన్మార్ మల్లన్న టీమ్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నుంచి ఖాజీపేట వరకు గురువారం చేపట్టిన బీసీ ఆజాద్ సైకిల్ యాత్రనుస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో మున్నూరు కాపుసంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కుటుంబ సమేతంగా ప్రతి గడపగడప కదలి రావాలని అన్నారు.ఈ యాత్రతో అగ్రవర్ణాల వెన్నులో వణుకు పుట్టేలా బీసీ కుటుంబాల మహా సమ్మేళనం ఉంటుందన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్య పెత్తనం అంతం చేసేందుకు బీసీల రాజ్యాధికారం సాధించేందుకు, బహుజనులే రాజ్యం ఏలేందుకు రాజకీయ యుద్ధభేరికి బీసీలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 2వ తేదీన వరంగల్ లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించే బిసి రాజకీయ యుద్ధభేరి ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి వెంకటేశ్వర్లు,తోట వెంకన్న, తోటసత్యం,అంబటి కిషన్ రాజు, తోట భిక్షపతి ,కొంతం శ్రీనివాస్,పొన్న రాజేష్, సత్తు రాజు,చిగురు సరితా,బొల్లు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# రామప్ప దేవాలయ హుండీల లెక్కింపు



- హుండీల ఆదాయం రూ.6,80,922

- దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్



**కవిత- ఈఓ బిల్లా శ్రీనివాస్**

వెంకటాపూర్(రామప్ప) జనవరి 30 మెజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన యునెస్కోగా గుర్తింపు పొందిన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థాన హుండీలను గురువారం లెక్కించారు.రామప్ప దేవాలయ మంటపంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ పరిశీలకురాలు నందనం కవిత పర్యవేక్షణలో హుండీలను విప్పి లెక్కించగా నోట్ల ద్వారా రూ. 6,41,935 రూపాయలు, నాణేముల ద్వారా రూ. 38,987 రూపాయలు మొత్తం రూ.6,80,922 రూపాయలు వచ్చినట్లు తెలిపారు.ఈ హుండీ లెక్కింపులో పరిశీలకురాలు నందనం కవిత,కార్య నిర్వహణాధికారి భిల్లా శ్రీనివాస్,మండల రెవెన్యూ అధికారులు,పోలీస్ సిబ్బంది,అర్చకులు సిబ్బంది,పురావస్తు శాఖ సిబ్బంది,టూరిజం సిబ్బంది పాల్గొన్నారు.

## ముళ్లకంపతో కలుపుతీత!

## వరంగల్ జిల్లాలో ఓ రైతు వినూత్న ఆలోచన



వర్ధన్నపేట.జనవరి30(మేజర్ న్యూస్ సూర్య):- పొలంలోని కలుపును ఓ రైతు ముళ్లకంప మండతో తొలగించి ఔరా అనిపించాడు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల గ్రామానికి చెందిన లోడెం సుధాకర్ తన వరి పొలంలో కలుపు పడటంతో దాన్ని తీసేందుకు వినూత్నంగా ఆలోచించాడు. రేగు చెట్టు ముళ్ల కంపను చేసులోంచి తీసుకెళ్తూ కలుపును తొల గించాడు. ఒక ఎకరాకు కలుపు తీసేందుకు రూ. 3వేల నుంచి 4వేల దాకా ఖర్చవుతున్న తరుణంలో సుధాకర్ ఆలోచన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది

## ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు



జఫర్ గడ్, జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని జఫర్ గడ్, వడ్డే గూడెం గ్రామంలో ఉన్నటువంటి గాంధీజీ విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలనేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలనేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జోన్ చైర్మన్ గాంధీ సోమన్న మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దాంశెట్టి సోమేశ్వర్ అశోక్. శ్రవణ్ కుమార్ నాగరాజు, బజ్జూరి సంతోష్, శ్రీనివాస్. రాజు, గందె సీతారాములు, బజ్జూరి చలమయ్య. కృష్ణమూర్తి రాజకుమార్ పట్టూరి రవి రామయ్య. సతీష్ పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి 2.25 లక్షల ఎల్ఓసి అందించిన

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, జనవరి30,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామానికి చెందిన మేడారపు సత్య నారాయణ గుండె సంబంధిత వ్యాధితో గత కొన్ని రోజులుగా బాధపడుతూ శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరిక అయ్యాడు.ఈ విషయాన్ని స్థానిక మాజీ ఎంపీటీసీ పూరుమాని రజాక్ యాదవ్ మాజీ ఉపముఖ్యమంత్రి,
ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2.25 లక్షల విలువగల ఎల్వోసి ని బాధితుని కుమారుడు గణేష్ కు గురువారం అందజేశారు.